




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం, 02 మార్చి 2026
అనంతపురం
శ్రీ సత్యసాయి
పేజీలు 14


## నేడు సింహవాహనం

కదిరి, మేజర్ న్యూస్:

కాంక్రీట్ లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలలో భాగంగా నేడు (సోమవారం రాత్రి) స్వామివారు సింహ వాహనంపై వీధుల్లో విహరిస్తారు. స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకారం గావించి సింహవాహనంపై అధిరోహింపజేసి తిరుమాడ వీధుల్లో ఊరేగించనున్నారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి ఉభయ దారులుగా మట్టం నరసింహయ్య, భాగ్యమ్మ వారి కుమారులు, కృష్ణమోహన్ సన్స్, నిరంజన్, మాటిశెట్టి వీరయ్య, నిర్మలమ్మ, మాడిశెట్టి నరసయ్య, విజయలక్ష్మి లు వ్యవహరించనున్నారు.



## మార్చిలో పన్ను చెల్లింపులపై స్పెషల్ డ్రైవ్

**పన్ను చెల్లింపులు వేగవంతం చేయకపోతే కఠిన చర్యలు**

**నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు**

04




సైకిల్ ర్యాలీ చేపట్టిన కలెక్టర్, ఎస్పీ తదితరులు

## మహిళల భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి..

పుట్టపర్తి. మేజర్ న్యూస్:

ప్రభుత్వాలు, పోలీస్ వ్యవస్థ మాత్రమే మహిళలకు రక్షణ ఇవ్వాలన్న ఆలోచన కాకుండా సమాజంలో మహిళల భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు.

ఆదివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అంతర్జాతీయ మహిళా వారోత్సవా లను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి గణేష్ కూడలి వరకు నిర్వహించిన ర్యాలీ లో కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అంకిత సూరన, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

మిగతా 03



## అంగన్వాడీలకు అండగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్

**రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు వెల్ఫేర్లు చిరు ఉద్యోగాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, అంగన్వాడి ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టి దివాళ తీసిందని ఎమ్మెల్యే సురేంద్రబాబు మండిపడ్డారు.**

**రూ.8668లక్షలు విడుదల చేసి అంగన్వాడి కేంద్రాలకు నిధులు కేటాయించాం**

**ఒకటవ తేదీనే అంగన్వాడీలకు జీతాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం**

**58204మంది అంగన్వాడీలకు రూ.75కోట్ల వ్యయంతో 5జి ఫోన్లు అందించాం**

**గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టి దివాళ తీసింది - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

గతంలో ఎన్నడు లేని విధంగా చరిత్రలో రెండు సార్లు అంగన్వాడి వేతనాలు పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిరంతరం అమలు చేస్తూ కృషి చేస్తుందన్నారు. అంగన్వాడీలకు మౌలిక సదుపాయాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలకు తాగునీటి

03



## హంసవాహనంపై నారసింహుడు

శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారు హంస వాహనంపై తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శన మిచ్చారు.

05

## అంగన్వాడీలంతా అర్థం చేసుకోవాలి

మీ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా ఉంది

అంగన్వాడీలకు 2సార్లు వేతనాలు పెంచింది ముఖ్యమంత్రి చంద్రబాబే : పరిటాల శ్రీరామ్

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్

**అంగన్వాడీలకు గతంలో ఎప్పుడూ ఎవరూ చేయని విధంగా రెండు సార్లు వేతనాలు పెంచింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రస్తుతం అంగన్వాడీలు తమ డిమాండ్ల కోసం ఆందోళన బాట పట్టిన నేపథ్యంలో ఆయన ప్రత్యేకంగా కొన్ని అంశాల గురించి ప్రస్తావించారు.**

03



## నేడు కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్స్..

పుట్టపర్తి. మేజర్ న్యూస్:



మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం, కదిరి, మడకశిర డివిజన్లకు చెందిన అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తారన్నారు. ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టబడుతుందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యూటేషన్, పట్టాదారు పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు.




## సమయపాలనలో కఠిన ఆంక్షలు తగదు... ఆపస్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యాయుల హాజరు వ్యవస్థపై అమలు చేస్తున్న అత్యంత కఠిన, కేంద్రీకృత విధానాలు విద్యా వాతావరణాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఇప్పటికే ఉపాధ్యాయులు బోధనేతర పనులు, వివిధ కార్యక్రమాలు, పరిపాలనా బాధ్యతలతో తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారు అని, అదనంగా అధికారులు తీసుకుంటున్న వరుస నిర్ణయాలు వారిపై మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురి చేస్తున్నాయని,ఈ పరిస్థితుల్లో మరింత కఠిన హాజరు ఆంక్షలు విధించడం సమంజసం కాదు అని , ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు మానుకొని ప్రశాంత వాతావరణం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్ )అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రిస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.శివ ప్రసాద్ నాయుడు, వై.రామన్న, హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శులు పీజీ రమేష్, వెంకటేష్, దాసరి వరదరాజులు, అనంతపురం నగర అధ్యక్షులు చికిరప్ప, బెలుగుప్ప మండల అధ్యక్షులు మలోబన్న, ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతులయ్య, మల్లికార్జున, విజయ్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గూగూడు కుళ్లాయి స్వామి ఆలయంలో వేలం పాట

**గూగూడు ఆలయ కార్య నిర్వహణ అధికారి శోభ**



పుట్లూరు,మేజర్ న్యూస్ : నార్పల మండలంలోని గూగూడులో వెలిసిన శ్రీ కుల్లాయస్వామి దేవాలయంలో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈఓ సాకేతపురం శోభా తెలిపారు. మార్చి 4 వ తేది బుధవారం ఆలయంలో సంవత్సరం పాటు చక్కెర, టెంకాయలు అమ్ముకొను హక్కు, సప్లయర్స్ నిర్వహించుకునే హక్కును బహిరంగ వేలం నిరహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహనాధికారి సాకేతపురం శోభా తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాలయానికి బకాయిలున్నవారు అనర్హులన్నారు. 50 వేల రూపాయల నగదు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు.

## శ్రీ రేణుకాచార్య స్వామి జయంతి వేడుకలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రం నందు శ్రీ రేణుక చార్య స్వామి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనేకల్ గ్రామంలో ఉదయం శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరశైవ సంఘం వారు శ్రీ రేణుక చార్య స్వామి చిత్రపటాన్ని ట్రాక్టర్ నందు ఉంచి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి స్వామి వారి చిత్రపటాన్ని బస్టాండు నుంచి దిగవగేరి వరకు పుర వీధుల గుండా స్వామివారిని ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామి వారికి అఖండ హారతి ఇచ్చి ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో వీర శైవ సంఘం వారు అందరూ పాల్గొన్నారు.

## కొత్తపల్లి రోడ్డు అధ్వానం... పట్టించుకోని అధికారులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాలు మండలం దర్గా హోన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి, గాజుల మల్లాపురం వెళ్లే రహదారి అద్వాన స్థితిలో ఉన్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మండలంలోని మారుమూల గ్రామమైన కొత్తపల్లి నుంచి గాజుల మల్లాపురానికి వెళ్లే రహదారి గుంతలు మయమై వాహనాచోదకులు పడరాని పాటుపడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ రహదారికి కనీసం మట్టి కూడా వెయ్యని దుస్థితిలో ఉంది. కొత్తపల్లి నుంచి ఉరవకొండ రహదారికి చేరుకోవడానికి అడుగడుగున గుంతలు ఉండడంతో ప్రయాణం నరకంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరిగిపోవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలకి సైడ్ ఇవ్వడంలో వాహన చోదకలకు ముళ్ళు కంపులు తగిలి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుంతలు మయమైన కొత్తపల్లి రోడ్డుకు మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# పోలీసుల విస్తృత కౌన్సిలింగ్ !

**అనంతపురం జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కఠిన హెచ్చరికలు!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు మరింత బలం చేకూర్చే దిశగా జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీసులు విస్తృతంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు సర్కిల్ అధికారులు, ఉప నిరీక్షకులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లను పిలిపించి, వారి గత ప్రవర్తనను గుర్తు చేస్తూ భవిష్యత్తులో సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టంగా హెచ్చరించారు.

**పోలీసుల ముఖ్య సూచనలు!! :** నేరాలకు పూర్తిగా దూరంగా ఉండాలి, మంచినడవడికతో జీవనం సాగించాలి. అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం లేదా రవాణా చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటారు. చెడు వ్యసనాలను మాని, కుటుంబ బాధ్యతలను గుర్తుంచుకుని సక్రమ మార్గంలో నడవాలి. రౌడీషీటర్లు, అనుమానిత నేరస్తులపై నిరంతర నిఘా కొనసాగుతుంది. ఎటువంటి గొడవలు, బెదిరింపులు, అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఈ సందర్భంగా పోలీసులు నేరప్రవృత్తి మానుకుని సమాజానికి ఆదర్శంగా మారాలని, కుటుంబ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత బలపర్చాలని పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

## కుంటకు చెరువు నీరు విడిపించాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కి వినతిపత్రం



పుట్లూరు,మేజర్ న్యూస్ : శింగనమల మండలం ఈస్ట్ నరసాపురం కుంటకు శ్రీ రంగరాయల చెరువు నుండి నీరు వచ్చేలా చూడాలని కోరుతూ మండల రైతులు, బిజేపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి వినతిపత్రం సమర్పించారు.శింగనమల చెరువు ద్వారా ఈస్ట్ నరసాపురం కుంటకు గతంలో నీళ్లు వచ్చేవని తెలియజేశారు. రైతులు ఈ కుంట నీటి ఆధారంగా పంటలు సాగు చేసుకోవడంతో పాటు పశువులకు తాగునీరు లభించేదని అన్నారు. కుంట ప్రస్తుతము పూడిపోయిందని తెలిపారు. ఈస్ట్ నరసాపురం,పెద్దమట్లగొంది,సోదనపల్లి,గోవిందరాయునిపేట గ్రామ రైతులు కలిసికట్టుగా ఎర్పడి చందాలు పోగు చేసుకుని కుంట పూడికతీత పూర్తి చేశామన్నారు. కుంటకు అనుసందానంగా గోవిందరాయునిపేట వద్ద కాలువ నిర్మాణం చేసుకునేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. జలవనరుల శాఖ అధికారులతో మాట్లాడి చెరువు నీటిని కాలువ ద్వారా కుంటకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులందరు ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి విన్నవించారు.

## కంబదూర్ నుండి ఐపార్సపల్లి వరకు తారు రోడ్డుకు భూమి పూజ



కంబదూరు, మేజర్ న్యూస్ : స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు చొరవతో కంబదూర్ నుండి ఐపార్సపల్లి వరుకు 8కిలోమీటర్లు మేర తారు రోడ్లు రోడ్డుకి భూమి పూజ చేయడం జరిగింది. ఊరు పుట్టినప్పటి నుండి రోడ్డు సరిగా లేక నాన ఇబ్బందులు పడుకుంటు మండల కేంద్రంనకు వెళ్లే పరిస్థితి ఐపార్సపల్లి గ్రామం నందు ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు రోడ్డు అడగగా గెలిచిన రెండు సంవత్సరాలలోపు రోడ్డు మొదలుపెడుతాం అని హామీ ఇవ్వడం జరిగింది. చెప్పిన మాట ప్రకారం రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగింది. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ధర్మేంద్ర యువ నాయకుడు బిల్లే ప్రభాకర్ సీనియర్ నాయకులు రమేశప్ప, రెడ్డప్ప, బెల్లం వెంకటేష్, రామాంజి, అశోక్, బిల్లే సోమశేఖర్, బోయ నరేంద్ర, మజ్జిగ వాసు, వెంకటేష్ నాయక్, బిల్లే శివ, గోవింద్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ గురుమూర్తి బిల్లే ఆనంద్, శ్రీకాంత్, లింగమూర్తి, డీలర్ శివ, మారెక్క నారాయణ, నరసింహ, మహాలింగ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- వందలాది మందికి ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ
- కీళ్లు ఎముకల బాధలకు చెక్ ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన
- బలహీన వర్గాలకు భరోసా, ట్రస్ట్ సేవలకు ప్రశంసలు
- గ్రామీణ లకు వరం నిపుణుల చేతుల్లో ఉచిత చికిత్స



కుందుర్పి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బాసాపురం గ్రామ నికి చెందిన కీర్తిశేషులు ప్రమీలమ్మ, మాజీ విఆర్ఓ రామలింగారెడ్డి జ్ఞాపకార్థం "ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం" అనే లక్ష్యంతో స్వామి వివేకానంద మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్ శాంతకుమారి, హైకోర్టు అడ్వకేట్ మల్లారెడ్డి సమన్వయంతో భారీ స్థాయిలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ముఖ్యంగా కీళ్లు ఎముకలు నడుము, నడుమునొప్పి, వంటి ఆర్థ్రైటిల్స్ దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు, మహిళలు కార్మికులు ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఈ వైద్య శిబిరానికి నిపుణులైన ఆర్థోపెడిక్ వైద్యులు నిపుణులు రామిరెడ్డి,శ్రీనివాస్ ఆధునిక పరిసరాలతో పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందులు ఎక్స్రే సలహాలు అందించారు. శాస్త్ర చికిత్సకు అవసరమయ్యే రోగులను గుర్తించి తదుపరి చికిత్సకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ శాంతకుమారి మాట్లాడుతూ సమాజసేవే పరమధర్మం అనే సందేశం తో స్వామి వివేకానంద ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాల కొరతను దృష్టిలో ఉంచుకొని కళ్యాణదుర్గం ప్రాంతంలో ప్రతి నెల ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. తర్వాత ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం గా ఉన్నప్పుడే కుటుంబం సమాజం అభివృద్ధి ఆర్థికంగా బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ శిబిరంలో వందలాది మంది రోగులు నమోదు చేసుకుని సేవలు పొందగా స్థానిక ప్రముఖులు సామాజిక కార్యకర్తలు యువకులు స్వచ్ఛందంగా సేవలందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వైద్య బృందం వాలంటీర్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 301 వైద్య పరీక్షలు చేయించుకొని ఉచిత మందులను పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణమరాజు, కృష్ణమూర్తి ఈ వైద్య శిబిరం విజయవంతం కావడానికి మార్గదర్శకులు అయ్యారు. ఆరోగ్య సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలిచిన ఈ మెగా వైద్య శిబిరం ప్రజల్లో విశేష స్పందన రేకెత్తించింది. ఇదే తరహా మరొక వైద్య శిబిరం ఈనెల 29న కంబదూరు మండల కేంద్రంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ఆర్థోపెటిక్ సంబంధించిన రోగుల అధిక సంకలో పాల్గొని శాస్త్ర చికిత్సలు పొందాలని ట్రస్ట్ నిర్వాహకులు కోరుతున్నారు.

## బాలిక ఆచూకీ పై ఫిర్యాదు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఆచూకీ కనపడడం లేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు...

# చెత్తను తరలించమంటే కాల్చేస్తున్నారు..

**భయం గుప్పెట్లో ఆసుపత్రి ప్రాంగణం అపార్ట్మెంట్ వాసులు**

**మందులు బయోవ్యర్థాలను కూడా తగలేస్తున్నారు**





**అనంతపురం, మేజర్ న్యూస్ :**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో లక్షలకు లక్షలు శానిటేషన్ కాంట్రాక్టర్ కు దోచిపెడుతున్న సదరు అధికార యంత్రాంగం ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తను తరలించకుండా ఏకంగా చెత్తను డంప్ చేసి కాల్చేస్తున్న వైనం తీవ్ర దుమారం రేపుతోంది. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో చెత్తను తరలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సదరు కాంట్రాక్టర్ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. కానీ ఇక్కడ సదరు కాంట్రాక్టర్ తన పనులను సక్రమంగా చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులు తమ అవినీతి అక్రమాలతో అతనికి వత్తాసు పలుకుతూ చోద్యం చూస్తున్నారు. ప్రధానంగా చెత్తను ఎప్పటికప్పుడు తరలించేందుకు సదరు కాంట్రాక్టర్ చర్యలు చేపట్టాలి. కానీ ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తను పోగేసి దానిని నిబంధనలకు విరుద్ధంగా కాల్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా ఆసుపత్రి ప్రాంగణంలోని చెస్ట్ వార్డ్ కు అత్యంత సమీపంలో ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్న నేపథ్యంలో సదరు వార్డులో చేరిన రోగులకు తీవ్ర ఇబ్బందికరంగా మారుతుంది. ఈ అంశానికి సంబంధించి పూర్తి అవగాహన ఉన్న ఉన్నతాధికారులు కేవలం చోద్యం చూస్తున్నారే తప్ప దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పరిస్థితి రోజురోజుకు అధ్వాన్నంగా తయారయింది.

**బయో వ్యర్థాలను సైతం కాల్చేస్తున్నారు....**

ఆసుపత్రి ప్రాంగణంలో రోజుకు వేల బయోవేర్థాలు తయారవుతాయి. వాటికి సంబంధించి పూర్తి అవగాహన కలిగిన వాటిని ఎలాంటి ఇబ్బందికరమైన వాతావరణంలో వేయకుండా జాగ్రత్తలతో కూడిన డిస్పోస్ చేయాల్సిన నిబంధనలు ఉన్నాయి. కానీ సదరు కాంట్రాక్టర్ వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం ఆసుపత్రి ప్రాంగణంలో అన్నింటిని పోగుచేసి తగలబెడుతున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిలో ఆసుపత్రి ప్రాంగణంలో తయారయ్యే బయో వ్యర్థాలను సైతం వీటిలో కాల్చి వేయడం ద్వారా ఆసుపత్రి ప్రాంగణానికి అనుకొని ఉన్న వారికి కొత్త కొత్త రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా సదరు వ్యవహారం జరుగుతున్న అధికారులు మాత్రం ఏ మాత్రం వీటి గురించి పట్టించుకోవడం లేదు. దీంతో నిత్యం రోగుల బారిన పడే దయనీయ పరిస్థితి నెలకొంది. సదరు కాంట్రాక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి సమీప బంధువు అని ఇక్కడ అనధికారికంగా పెత్తనం చలాయిస్తున్న కొందరు వ్యక్తుల కనుసన్నలలో ఈ వ్యవహారం కొనసాగుతోంది. వారిని చట్టా పట్టాలు ఏసుకొని ఇక్కడి అధికార యంత్రాంగం తిరుగుతున్నారు. వారికి మామూలు అందుతున్నాయి అనే ఉద్దేశంతోనే ఇలాంటి వ్యవహారంలో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## అంగన్వాడీలకు అండగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం

▸▸ మొదటి పేజీ తరువాయి

సౌకర్యాలు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.8668లక్షల నిధులు విడుదల చేసిందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అంగన్వాడీలకు ఒకటవ తేదీన వేతనాలు అందించేందుకు చర్యలు తీసుకొని, అంగన్వాడి జీతాలు ఆలస్యం కాకుండా శాశ్వతంగా చెక్ పెట్టిందన్నారు. 58204మంది అంగన్వాడి వర్కర్లకు సూపర్వైజర్లకు బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్ఫోన్లను అందించిన ఘనత కూటమి ప్రభుత్వమే దక్కుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలు హాజరు 70% నుండి 96 శాతానికి పెంచడానికి ప్రత్యక్షంగా ప్రభుత్వానికి ఫలితం వచ్చిందన్నారు. అంగన్వాడీల ఎన్నో సంవత్సరాల నుండి గ్రాజిటీకలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. గ్రాజిటీ చెల్లింపుకు 2025లో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లో రూ.20కోట్లు కేటాయించి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో అంగన్వాడీలకు అండగా నిలిచిన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కే దక్కిందన్నారు. అంగన్వాడి సెంటర్లకు టీవీఆర్ఓ వాటర్ ప్లాంట్ లు టీచర్లు ఆయాలకు టాయిలెట్ సౌకర్యం కల్పించి వేసవిలో 15రోజుల సెలవులు, నాణ్యమైన వంట తయారీకి ఇండక్షన్ స్టవ్ సామాగ్రిని కూటమి ప్రభుత్వం అందించింది అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా 5000 మినీ అంగన్వాడి కేంద్రాలను పూర్తిస్థాయి కేంద్రాలుగా అప్డేట్ చేశామన్నారు. అంగన్వాడి కార్యకర్తకు టీచరుగా పదోన్నతులు కల్పించి పూర్తిస్థాయిలో వేతనాల అందిస్తూ కొత్తగా 5000మందికి అంగన్వాడ్ సహాయకులను నియమిస్తుందన్నారు. అంగన్వాడీలు 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించి, అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్షుణ్ణంగా ఉన్న ఉద్యోగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగులకు అండగా భరోసాగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు , ఆర్భాటాలకు వెళ్లి, రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టి రాష్ట్ర ప్రజలపై అప్పులు మోపిన ఘనత వైసీపీ జగన్ కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే సురేంద్ర బాబు పేర్కొన్నారు.

## అంగన్వాడీలంతా అర్థం చేసుకోవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వంలో మీకు ఎలాంటి మేలు జరిగింది.. ఇప్పుడు ఏం జరుగుతోందన్నది పునఃపరిశీలన చేసుకోవాలని శ్రీరామ్ అంగన్వాడీలకు సూచించారు. జగన్ రెడ్డి అవలంభించిన విధానాలతో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అన్ని సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారన్నారు. ఈ క్రమంలో అంగన్వాడీలకు గతంలో ఇచ్చిన హామీల గురించి కూడా ప్రభుత్వం పరిశీలన చేస్తోందన్నారు. అయితే ఈ 20 నెలల కాలంతో పాటు గతంలో అంగన్వాడీలకు ఏం చేశామన్నది ఒక్కసారి వారే గమనించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిందన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్ఫోన్లు అందించిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితం కనిపిస్తోందన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిన విషయాన్ని ఎవరూ మర్చిపోవదన్నారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తోందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని.. దీనిని అంగన్వాడీలు గమనించాలని శ్రీరామ్ సూచించారు.

## పెరిగిన చికెన్ ధరలు

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల వ్యాప్తంగా చికెన్ ధరలు ఆదివారం విపరీతంగా పెరిగిపోవడంతో వినియోగదారుల ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజులుగా తగ్గుముఖం పట్టిన చికెన్ ధరలు ఆదివారం రూ.200లకు ఉండవలసిన చికెన్ ధరలు ఒక్కసారిగా రూ.260లు ధర పెరిగింది. చికెన్ ధరలు రోజురోజుకు పెరిగిపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.



## మహిళల భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక కుటుం బం లేదా వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదగడంలో మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మార్చి 8న జరిగే మహిళా దినోత్సవం సందర్భంగా **Give to gain** అనే థీమ్ తో ముందుకు వెళ్తామన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ సమాజం మహిళలకు ఏది ఇస్తుందో అది వారు తిరిగి సమాజానికి ఇస్తారని, మహిళలను గౌరవించగలిగితే సమాజం మంచి భావాలతో ముందుకు వెళు తుందన్నారు. మహిళలకు శిక్షణ భద్రతపై అవగాహన కల్పిస్తే వారు పదిమందికి ఈ భద్రత శిక్షణ పై అవగాహన పెంచుతారన్నారు. సమాజంలో గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కుటుంబ స్థాయి నుంచి బాలికలకు సమాన హక్కులు కల్పించాలని అడిషనల్ ఎస్పీ అంకిత సురాణ పేర్కొన్నారు. మహిళలు భయపడకుండా ముందుకు రావాలని, సమస్యలు ఎదురైతే వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు.

## కారు ఆర్టీసీ బస్సు ఢీకొని ముగ్గురు మృతి

**పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం**

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి**

**శోకసంద్రంలో ముదిగల్లు గ్రామం**





కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కారు ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందినట్లు సిఐ హరినాథ్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని గుబనపల్లి గ్రామ సమీపంలో రాయదుర్గం డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు, షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం ఆదివారం చోటుచేసుకుంది. సీఐ హరినాథ్ వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగల్లు గ్రామానికి చెందిన చాకలి హనుమంత రాయుడు (45), కళావతి (24), శివ (25), ఆదివారం గుబనపల్లి ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు సీఐ పేర్కొన్నారు. కనేకల్ పట్టణంలో వివాహ వేడుకలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సీఐ తెలిపారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అన్నా చెల్లెలు శివ, కళావతిగా గుర్తించామన్నారు. హనుమంత రాయుడు వారి సమీప బంధువుగా గుర్తించినట్లు సిఐ పేర్కొన్నారు. మృతులను కళ్యాణదుర్గం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోస్ట్మాస్టర్ నిమిత్తం కొరకు మృతులను తరలించామని, ఈ ఘోర రోడ్డు ప్రమాదాన్ని పరిశీలిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీహరినాథ్ వెల్లడించారు. ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మృతి కావడంతో ముదిగల్లు గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. మృతులను చూడడానికి తండోపతండాలుగా ప్రజలు రావడంతో మృతుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

## ప్రమాదంలో మృతి చెందడం నన్ను కలచివేసింది

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

**మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం - ఎమ్మెల్యే సురేంద్రబాబు**





కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం తీవ్రంగా నన్ను కలచివేచిందని, ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ పట్టణ పరిధిలోని గుబనపల్లి గ్రామం సమీపంలో కారు బస్సు ఢీకొని ముగ్గురు మృతి చెందడం చాలా బాధాకర విషయమని, ముదిగల్లు గ్రామానికి చెందిన చాకలి శివ, చంద్రకళ అన్నా చెల్లెలు, పెదనాన్న కుమారుడు హనుమంత రాయుడు ముగ్గురు మృతి చెందడం బాధాకరమన్నారు. జీవన్ ఉపాధి నిమిత్తం బెంగళూరుకు వెళ్లి జీవనం సాగిస్తున్న మీరు సమీప బంధువుల ఇంట్లో శు భకార్యం ముగించుకొని తిరిగి ప్రయాణంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గుబనపల్లి వద్ద ఘోర ప్రమాదంలో మృతి చెందడం నన్ను కలిసివేసిందని, మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ ప్రభుత్వం నుండి మృతుల కుటుంబానికి అండగా నిలుస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు భరోసా కలిగించారు.



## కూటమి ప్రభుత్వం రైతులకు
# అండగా నిలుస్తుంది

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటము ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు ఎదురుగా 12 చెరువులకు నీరు అందించాలని గత కొద్ది రోజుల నుంచి రైతులు చేపట్టిన దీక్షకు మద్దతుగా శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్నటువంటి 12 చెరువులకు నీరు అందించాలని ప్రత్యేకంగా అసెంబ్లీలో గళం విప్పి కచ్చితంగా మన గుంతకల్ నియోజకవర్గం లో ఉన్న 12 చెరువులకు నీరు తెప్పించే బాధ్యత నేను తీసుకుంటానని ఈ సభ ముఖంగా రైతులు అందరకు తెలియజేస్తున్నాను అని అన్నారు. అనంతరం దీక్ష చేస్తున్న రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జగదీష్, గోవిందు, వీరభద్ర స్వామి, మహేష్, గోపీనాథ్, ఎస్.ఎం.డి గౌస్, పట్టణ, మండల రైతులు, గుంతకల్లు పట్టణం, మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ పరిధిలో పలువురు పేదలకు క్యాంపు ఎమ్మెల్యే కార్యాలయంలో రూ.31,29,350 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,టిడిపి సీనియర్ నాయకుడు బండారు రవికుమార్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు,సిఎంఆర్ ఎఫ్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బొచ్చుపల్లిలో అభివృద్ధి పనులకు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో శ్రీకారం

### రూ.5లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన టీడీపీ నాయకులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా, స్థానిక శాసనసభ్యులు సురేంద్రబాబు ఆదేశాల మేరకు బొచ్చుపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. బొచ్చుపల్లి ?గ్రామంలోని గొల్లలదొడ్డి ఉన్నత పాఠశాల నుండి మారమ్మ గుడి వరకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు, రూ.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ?ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి హాజరైన వారిలో ?చంద్రశేఖర్ (టిడిపి మాజీ సర్పంచ్), ?మచ్చన్న (టిడిపి యువ నాయకుడు), ?వీరేష్, మల్లికార్జున, సన్నీ?రప్ప, బొమ్మయ్య, నవీన్, సురేష్, ?బాలయ్య, శివయ్య మరియు ఇతర నాయకులు కలరు. ?చాలా కాలంగా పాఠశాల నుండి గుడి వరకు వెళ్లే మార్గంలో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని, ఇప్పుడు సి.సి. రోడ్డు నిర్మాణంతో ఆ సమస్య తీరనుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మందు బాబులకు అడ్డా
# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

ధర్మశాల ప్రాంగణంలో యదేచ్ఛగా మద్యం సేవిస్తున్న వైనం

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలకు నిలయం**





అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఎటు చూసినా మందు బాబులకు ప్రభుత్వ ఆసుపత్రి కేంద్ర బిందువుగా దర్శనం ఇస్తోంది. నాలుగు గంటలు దాటితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఆసుపత్రి ప్రాంగణం పర్యవేక్షణ కాదు కదా కనీసం ఆ వైపు కూడా చూడడం లేదు. ఆసుపత్రిని అంతా తామే మోస్తున్నాము అన్నట్టుగా వ్యవహరించే కొంతమంది ఉన్నతాధికారులు ఆసుపత్రిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు తనకు సంబంధమే లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కేవలం ప్రోటోకాల్ అనుభవిస్తూ ఆసుపత్రిలోని ప్రజల సొమ్ముతో తమ క్యాబిన్లను తీర్చిదిద్దుకున్న నిస్ సిగ్గు వ్యవహారమే తప్ప వారు ఆసుపత్రిలో చేసేదేమీ లేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలకు మందు బాబులకు అడ్డాగా మారింది. దీనికి తోడు స్వచ్ఛ పార్క్ లో అసాంఘిక కార్యకలాపాలతో యువతి యువకులు గలీజ్ పనులు చేసుకుంటూ సేద తీరుతున్నారు. ఆసుపత్రిని అబ్బాసు పాలు చేస్తున్నారు. అధికార యంత్రాంగం పూర్తిగా పర్యవేక్షణను గాలికి వదిలేయడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంది.

# బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడికి ఇన్ఫినిటీ ట్రస్ట్ చేయూత

**రూ.34780ల నగదు బాధితుడికి అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్**

**బాధితుల కష్టాన్ని చూసి చలించిపోతున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్**

**సామాజిక సేవే పరమవదిగ పని చేస్తున్న బద్దే నాయక్**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడికి ఇన్ఫినిటీ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ రూ.34,780ల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చాటుకుంది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మాట్లాడుతూ కమ్మదూరు మండలం వెంకటం పల్లి గ్రామానికి చెందిన కరియప్ప అనే వ్యక్తి గత ఆరు నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో, వారి కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో కూలిపోయిందని సమా చారాన్ని తెలుసుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబాలకు అండగా నిల్చామన్నారు. బాధితుడు అనారోగ్యానికి గురైనప్పటినుండి అనంతపురం పట్టణంలో సండే హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడని ఆస్తులమ్మి అప్పులు చేసి ఆర్థిక భారం మితిమీరిపోవడంతో కుటుంబ సభ్యుల ఆవేదనను చూసి చలించిపోయి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను బాధితులు ఆశ్రయించారు. ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ కావాలంటే రూ.34, 780ల బకాయి చెల్లించి వెళ్లాలని ఆసుపత్రి వారు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ బాధితుడు పూర్తి చేసి ఆసుపత్రి నుండి క్షేమంగా ఇంటికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ క్షేమంగా బాధితున్ని చేర్చామన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సేవల




ను కొనియాడి కృతజ్ఞతలు తెలిపి కన్నీరుమున్నీర య్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు సురేష్ కుమార్, ట్రస్ట్ వైస్ చైర్మన్ హరీష్, కార్యదర్శి అబ్దుల్ వాహబ్, తిప్పేస్వామి, మహేష్, రాము, ఓబులేసు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో పన్ను చెల్లింపులపై స్పెషల్ డ్రైవ్

**ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని అధిగమించాలి**

**పన్ను చెల్లింపులు వేగవంతం చేయకపోతే కఠిన చర్యలు**

**నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు**

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఇంటి పన్ను, నీటి పన్ను, ఖాళీ జాగా పన్నులు చెల్లింపులు వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులు , ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమిం చాలని.. తద్వారా నగరపాలక సంస్థను ప్రగతి పథంలో తీసుకెళ్దామని కమిషనర్ యం. జస్వంత్ రావు, అధికారులకు ఆదేశించారు. పన్ను వసూళ్లకు సంబంధించి ఆదివారం ఆయన సర్క్యులర్ విడుదల చేశారు. ఈనెల 2వ తేదీ నుంచి నెలాఖరు మార్చి 31 వరకు రోజువారి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. లక్ష్యానికి సంబంధించి ప్రతి స్వర్ణ వార్డ్ పరిధిలోలో రోజువారి లక్ష్యాన్ని చేదించాలని సర్క్యులర్ లో పేర్కొన్నారు. నగరంలోని 50 డివిజన్లకు సంబంధించి 74 స్వర్ణ వార్డులు పరిధిలో ఇంటి పన్ను మొత్తం 59,650



మున్సిపల్ కమిషనర్ ఎం జస్వంత్ రావు

అసెస్మెంట్ లు ఉన్నాయని వాటి లక్ష్యం రూ 64.74 కోట్లు అని, రోజు వారి టార్గెట్ రూ 2 కోట్ల పన్ను వసూలు చేయాలన్నారు. అదేవిధంగా నీటి పనులకు సంబంధించి నగరంలో 35,131 అసెస్మెంట్ లు ఉన్నాయని వాటి లక్ష్యం రూ 10. 43 కోట్లు ఉందని రోజు వారి టార్గెట్ 32 లక్షలు వసూలు చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్ విజయవంతం చేద్దాం. ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ ఆఫీసర్లు జి సుజాత, హెచ్ లక్ష్మిదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఎస్ రఘునాథ్ రెడ్డి, సి చంద్రశేఖర్, బి కె కుల్లాయప్ప, బి పెద్దక్క పర్యవేక్షణలో వివిధ స్వర్ణ వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు, అమ్యూనిటీస్ కార్యదర్శులు మరియు ఫిట్టర్లు బృందాలుగా ఏర్పడి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. స్పెషల్ డ్రైవ్ కు విధిగా ప్రతి ఒక్కరూ హాజరు కావాల్సిందే అన్నారు, నిర్లక్ష్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పమని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న వారిని పట్టుకున్న సబ్ ఇన్స్పెక్టర్ జి.మహేష్

కుందుర్పి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆపిలేపల్లి గ్రామ శివారులో



సబ్ ఇన్స్పెక్టర్ జి మహేష్ కి రాబడిన సమాచారం మేరకు కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న అంగడి రామమూర్తి పట్టుకొని అను అతనిని అరెస్టు చేసి అతని నుండి 25 హైవాట్స్ విస్కీ 90 ఎం ఎల్ టేట్రా ప్యాకెట్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

## అబ్బురపరిచిన కరాటే విన్యాసాలు

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలుర హై స్కూల్ లో కియో జపాన్ షోటో ఖాన్ కరాటే డు అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం ఖాద్రి కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ ఏపీ ప్రెసిడెంట్ మాస్టర్ అక్బర్ అలీ నిర్వహించిన కరాటే బెల్ట్ ఎగ్జామినేషన్ లో 29 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని చాకచక్యంగా పంచెస్ కిక్స్, బ్లాకింగ్స్, సెల్ఫ్ డిఫెన్స్, టెక్నిక్స్ నాంచాక్, రొటేషన్ టైల్స్ తలతో బ్రేకింగ్ కథస్ మేకులపై పడుకొని కడుపు



పైన బండరాళ్లు పగులకొట్టారు. అక్కడికి విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులందరినీ ఆశ్చర్యానికి గురి చేశాయి. కరాటే బెల్ట్ ఎగ్జామినేషన్ లో పాల్గొన్న విద్యార్థులు ఎల్లో బెల్ట్స్ 15 మంది తీసుకోగా ఆరెంజ్ బెల్ట్7 మంది సాధించగా, గ్రీన్ బెల్ట్ ముగ్గురు సాధించగా పర్పుల్ బెల్ట్ ఒకరు బ్రౌన్ 3 ప్రేక్ష సాధించగా బ్లాక్ బెల్ట్ హారిక రాయల్ భవ సాధించారు. కేకేఎస్ఎస్ కరాటే ఏపీ ప్రెసిడెంట్ మాస్టర్ అక్బర్ అలీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆరోగ్య వంతులుగా ఉండాలంటే క్రమం తప్పకుండా క్రమశిక్షణగా వ్యాయామాలు చేయాలి, విద్యార్థులు కరాటే బాక్సింగ్ లాంటి గేమ్స్ ని నేర్చుకుంటే ఆరోగ్యంగా ఉంటే మనల్ని మనం కాపాడుకుని మానసికంగా శారీరకంగా దృఢత్వంతో ఉంటారని తెలిపారు. అలాగే మన దేశ రక్షణకు ఉపయోగపడేలా ఉండాలి తెలియ జేశారు. శిక్షణ ఇచ్చిన మాస్టర్ అక్బర్ అలీ విద్యార్థుల తల్లిదండ్రులు శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ మహమ్మద్ రఫీక్, జి హారిక పాల్గొన్నారు.

## పాత్రికేయుల ప్రాణ భద్రతే లక్ష్యం



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు నేడు డీఎస్పీ విజయ్ కుమార్, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేస్తున్నట్లు దాత కొండ బోయిన సతీష్ తెలిపారు. సమాజానికి నిజమైన సమాచారాన్ని అందించేందుకు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ విధి నిర్వహణలో నిమగ్నమై ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల రోడ్డు భద్రతను దృష్టి లో ఉంచుకొని నేడు ఉదయం 11 గంటలకు స్థానిక ఒడిసి పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. పాత్రికేయుల భద్రతకు అంకిత భావంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు కోరారు.

## రేపు లేపాక్షి ఆలయం మూసివేత

**లేపాక్షి మేజర్ న్యూస్ :** లేపాక్షి గ్రామంలో వెలిసిన శ్రీ దుర్గా, వీరభద్ర స్వామి దేవాలయం చంద్రగ్రహణం కారణంగా రేపు అనగా మార్చి 3 వ తేదీన మూసివేస్తున్నట్లు ఈవో నరసింహామూర్తి తెలిపారు, చంద్రగ్రహణం కారణంగా ఉదయం నిత్య పూజల అనంతరం 3 వ తేదీన ఉదయం 8:30 గంటలకు దేవాలయం తలుపులు మూసి వేయడం జరుగుతుందని భక్తాదులందరూ సహకరించాలని తెలిపారు , భక్తులకు పునర్దర్శనం 4 వ తేదీ ఉదయం ఆలయం శుద్ధి తర్వాత 7 గంటలకు భక్తులకు దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు.

## శాసనమండలిలో వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరు సిగ్గుచేటు..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** రాష్ట్ర శాసనమండలిలో వైకాపా సభ్యులు వ్యవహరించిన తీరు సిగ్గుచేటు అని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడితో పాటు కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కుళ్లాయప్ప యాదవ్ ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించారు. బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో రాష్ట్రంలోని అనేక దేవాలయాలపై దాడులు జరిగిన విషయాలపై విచారణ జరుగుతున్న సమయంలో, శాసనమండలిలో వైకాపా సభ్యులు బిజెపికి చెందిన




ఇద్దరు మంత్రులపై వ్యవహరించిన తీరు సమంజసంగా లేదన్నారు. శాసన సభతో పాటు శాసనమండలిలో వైకాపా ప్రతిపక్ష పాత్ర పోషించడంలో విఫలమైందన్నారు. ప్రతిపక్ష హోదా లేదని వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి శాసనసభను వదిలి వెళ్లిపోయారని, 2014 నుంచి 2019 వరకు ప్రతిపక్ష హోదా ఉన్నప్పటికీ ఎందుకు శాసనసభను వదిలి వెళ్లిపోయారని ప్రశ్నించారు. అంతకుముందు యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో ఏడు మోర్చాలు ఉంటాయని, అందులో యువమోర్చా ద్వారా యువకులకు పూర్తిస్థాయి బాధ్యతలు ఇవ్వడం జరుగుతుందన్నారు. యువ మోర్చా ద్వారా ఎన్నికైన కార్యవర్గంకు నేడు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని భారతీయ జనతా పార్టీ ఆహ్వానిస్తుందని, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం

### 80కుటుంబాలు వైసీపీ వీడి తెదేపాలో చేరిక

### 11సీట్లకే వైసీపీని పరిమితం చేశారు ప్రజలు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జగన్ పాలనలో ప్రజలకు జరిగిన మేలు శున్యం అని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. గోరంట్ల మండలంలోని ఎర్రపల్లి వైసీపీకి చెందిన 80 కుటుంబాలు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖామంత్రి ఎస్ సవిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎర్రపల్లి వైసీపీ నాయకుడు పద్మనాభం రెడ్డి, ఎంపీటీసీ తిప్పమ్మతో పాటు మరికొంత మంది ప్రముఖులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువా కప్పి వారిని మంత్రి సవితమ్మ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ కాలంలో గోరంట్ల ప్రాంతంలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని విమర్శించారు. రైతులకు, మహిళలకు, యువతకు సరైన ప్రోత్సాహం లేకపోయిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని, వ్యవసాయ రంగంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. జగన్ హయంలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని, జనాలకు డబ్బులు ఇస్తే ఓట్లు



వేస్తారు అనుకున్నాడు. 11సీట్లకే వైసీపీని పరిమితం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి వేగవంతమైందని, నియోజకవర్గశీలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని ముఖ్య మంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షతులై పార్టీలోకి చేరిన వారు తెలిపారు. అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మంత్రి సవితమ్మకు అండగా నిలుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, హస్తం కళల రాష్ట్ర డైరెక్టర్ సోముశేఖర్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, కార్యదర్శి నరేష్, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, రవిమోహన్, మహమ్మద్, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, పసుపు లేటి శ్రీనివాస్, గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చెర్మన్ తిరుపాల్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హంసవాహనంపై నారసింహుడు

**కదిరి, మేజర్ న్యూస్:** శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారు హంస వాహనంపై తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శన మిచ్చారు. కదిరి పట్టణానికి చెందిన తోటం శెట్టి రాజ గోపాల్ శెట్టి ఉభయ దారులుగా వ్యవహరించారు. యాగశాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం హంస వాహనంపై శ్రీవారు తిరుమాడ వీధిలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారిని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. ముక్కోటి దేవతలు తమ వంతు సహకారాన్ని బ్రహ్మోత్సవాలకు అందించే ప్రక్రియలో భాగంగా బ్రహ్మ తన వాహనమైన హంసను శ్రీవారికి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసినట్లు భక్తుల విశ్వాసం. పాలలో ఉన్న నీటిని హంస వేరు చేసినట్లే .. స్వామివారిని దర్శించుకున్న వారిలో





శ్రీవారు వారు మంచి చెడును తొలగించి మంచిని సంప్రాప్తిస్తారని ప్రతీతి. హంస వాహనంలో కొలువైన శ్రీవారిని దర్శించుకునేందుకు పట్టణ ప్రజలు, ఇతర ప్రాంతాలు, కర్ణాటక కు చెందిన భక్తులు సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు. స్వామివారి హంస వాహనం సందర్భంగా కదిరి పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి, పలువురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.



## అనంతపురంలో ఘనంగా జగద్గురు రేణుకాచార్యుల జయంతి వేడుకలు

**అనంతపురం, మేజర్ న్యూస్:-** అనంతపురం జంగమ సమాజం ఆధ్వర్యంలో జగద్గురు రేణుకాచార్యుల జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఉదయం 8.30 గంటలకు పేట బసవేశ్వర స్వామి దేవస్థానం లో జరిగింది. జయంతి సందర్భంగా బసవేశ్వర స్వామి వారికి మరియు జగద్గురు రేణుకాచార్యులు వారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజ పెద్దలు రేణుకాచార్యుల బోధనలు, వీరశైవ సంప్రదాయ పరిరక్షణలో వారి పాత్రను స్మరించుకున్నారు. కార్యక్రమానికి హాజరైన జంగమ, వీరశైవ లింగాయత సమాజ సభ్యులకు నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీ నిధులతో బస్ షెల్టర్, కమ్యూనిటీ భవనాలకు భూమి పూజ



**పరిగి మేజర్ న్యూస్:** పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ధనాపురం హైవే వద్ద పార్లమెంట్ సభ్యుల నిధుల నుండి రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన బస్ షెల్టర్‌కు ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పరిగి వాల్మీకి విగ్రహం ఎదురుగా 5 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణం చేపడుతున్నారు.అదేవిధంగా బిందునగర్‌లో ఎంపీ నిధుల నుండి రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అయ్యప్ప స్వామి గుడి కమ్యూనిటీ భవనానికి కూడా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే. పార్థసారధి, యువ నాయకుడు బి.కె. సాయి కళ్యాణ్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ధనాపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదు : సీఐ జనార్ధన్



**లేపాక్షి మేజర్ న్యూస్:-** ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పక వాడాలని లేనిపక్షంలో ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్ర ఇబ్బందులు పడతారని హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ వాహనదారులకు కొండూరు గ్రామానికి వెళ్లే దారిలో అవగాహన కల్పించారు , అదేవిధంగా వాహనాలు నడిపే తప్పుడు ఫోన్ వాడరాదని అలాంటప్పుడే వాహన ప్రమాదాలు జరుగుతాయని వాహనదారులకు తెలిపారు, మద్యం సేవించి కూడా వాహనాలు నడపరాదని తెలిపారు , కార్లలో వెళ్లే వారు సీట్ బెల్ట్ లు తప్పనిసరిగా వాడాలన్నారు, ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎస్ఐ నరేంద్ర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నాటు సారా స్థావరాలపై పోలీసుల దాడులు..



**నార్పల మేజర్ న్యూస్:** మండలంలో గ్రామాలలో నాటు సారా స్థావరాలపై ఆదివారం నార్పల పోలీసులు దాడులు నిర్వహించారు. గూగూడు, జంగంరెడ్డిపల్లె గ్రామాల మధ్యలో వ్యాపారులు నాటు సారా కాయడానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. ఆ విశ్వసనీయ సమాచారంతో పోలీసులు మెరుపు దాడి చేసి భారీ ఎత్తున బెల్లం ఊట ధ్వంసం చేసారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని నార్పల ఎస్ ఐ సాగర్ తెలిపారు.

# రాయలసీమ ఎత్తిపోతల సాధనే లక్ష్యం

**కడపలో గ్రేటర్ రాయలసీమ వై కా పా నాయకుల కీలక సమావేశం**
**సమావేశంలో పాల్గొన్న మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య**



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను కాపాడుకోవడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నడుం బిగించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు ఆదివారం కడప



నగరంలోని మేడా కన్వెన్షన్ హాల్‌లో గ్రేటర్ రాయలసీమ వై కా నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సీమ ప్రయోజనాలను ఇతర రాష్ట్రాలకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. రాయలసీమకు ప్రాణప్రదమైన ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఈ ప్రాజెక్టు పనులు వేగంగా జరిగాయని, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కక్షతో పనులను నిలిపివేసిందని నేతలు ఆరోపించారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం ప్రజలను భాగస్వాములను చేస్తూ భారీ ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు ఉమ్మడి రాయలసీమ జిల్లాల కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన అగ్రిగోల్డ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ కోర్టులు ఏర్పాటు చేయాలి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దీర్ఘకాలికంగా అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా లేకపోవడం దురదృష్టకరంని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ,వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.కేశవరెడ్డి, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సిద్దేశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ పేర్కొన్నారు. ఆదివారం అగ్రిగోల్డ్ బాధితుల ఆందోళనకు సంబంధించిన కరపత్రం సిపిఐ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నుండి విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే ఆందోళనలో అనంతపురం జిల్లా అగ్రిగోల్డ్ బాధితులు ప్రత్యక్షంగా పాల్గొనటం జరుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ కోర్టులు ఏర్పాటుకై చాలా కాలం నుండి కోరడం జరుగుతుందని ప్రభుత్వం మట్నండి వైఖరి అవలంబించడంతోనే సోమవారం నుండి ఉద్యమం బలోపేతం చేస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్ర రూపంలో వుంటుందని ప్రభుత్వం బాధితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని అధికారంలోకి రావడానికి అగ్రిగోల్డ్ బాధితులను పావుగా వాడుకొని అధికారంలోకి వస్తేనే మమ్మల్ని మరచి పోవటం ఆనవాయితీగా మారిందని వారు వాపోయారు.అగ్రిగోల్డ్ బాధితులు చేపట్టే న్యాయమైన ఉద్యమానికి ప్రజలు మద్దతు అందించాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ ,వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, శ్రీనివాసులు, కాటమయ్య, నారాయణరెడ్డి,కృష్ణవేణి, తిప్పయ్యస్వామి పాల్గొన్నారు.

## జమ్మల బండ గ్రామంలో త్రాగునీరు కోసం రోడ్డు పై మహిళలు ధర్నా



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం జమ్మల బండ గ్రామంలో త్రాగునీరు కోసం ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డు పై ధర్నా చేపట్టారు నెల రోజులు నుంచి త్రాగునీరు కోసం సమస్యను అధికారులు పట్టించుకోలేనందున త్రాగునీరు కోసం చాలా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం తో ధర్నాలు చేపట్టారు మా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మహిళలు ధర్నాలో మాట్లాడుతూ మాకు మంచి త్రాగునీరు పరిష్కరించాలి లేని ఎడల మేము ధర్నాలు విరమించే ప్రసక్తే లేదని మహిళలు ధర్నా చేశారు.

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**మడకశిర మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని పేలు బండ గ్రామ సమీపంలో ఆదివారం బులెరో వాహనం బోల్తా పడటంతో వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గాయాలు కావడంతో స్థానిక ప్రజలు హుటాహుటిన మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. గాయపడిన వ్యక్తులకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సూచించారు.

# ఘనంగా ఎస్.శారదాబాయి పదవీ విరమణ



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** కల్లూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దీర్ఘకాలంగా ప్రధానోపాధ్యాయురాలిగా సేవలందించిన ఎస్. శారదాబాయి ఫిబ్రవరి చివరిన పదవీ విరమణ పొందారు. ఆమె తన సేవా కాలంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి, నైతిక విలువల పెంపొందింపుకు విశేష కృషి చేశారు. అనేక మంది విద్యార్థులు ఆమె బోధనతో ఉన్నత స్థాయికి ఎదిగారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రశంసలు పొందారు. మున్సిపల్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రామానాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్, ఏపీటీఎఫ్ 1938 అనంతపురం శాఖ ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్, గౌరవ అధ్యక్షులు అశోక్ నాయక్, సభ్యులు జయరాం నాయక్, పీఎం రవీంద్ర, ఆదినారాయణ, గాంధీనాయక్, ప్రసాద్ నాయక్, గ్రామ పెద్దలు ఆమెకు ఘనంగా సన్మానించారు. భవిష్యత్తు జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. శారదాబాయి ఆరోగ్యంతో, ఆనందంతో తన వేషజీవవితం గడపాలని అందరూ ఆకాంక్షించారు.

## దళిత, గిరిజన అధికారులపై వేధింపులాపాలి

**కదిరిటౌన్, మేజర్ న్యూస్:** దళిత గిరిజన అధికారులపై వేధింపులకు పాల్పడుతున్నారని వేధింపులు సరికాదంటూ కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీవిజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా, కడప జిల్లాలోని బలహీన వర్గాల నుంచి కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకున్న పోలీస్ శాఖ అధికారులు సిఐ, డిఎస్పీలపై పత్రికల్లో ఆరోపణ రావడం చాలా బాధాకరమైన విషయమని, నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు రక్షణ కల్పించాలని ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్ష



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025 – 26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి ప్రవేశ పరీక్ష, ఐఐటి, నీట్ లో ఉచిత శిక్షణ కోసం ఎంట్రన్స్ ఎగ్జామ్ ఆదివారం సజావుగా జరిగాయని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి తెలిపారు. మొత్తం 16 పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించిన ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించగా, 7,040 మంది విద్యార్థులకు గాను 6,457 మంది విద్యార్థులు హాజరయ్యారు. 583 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్షకు 4,038 విద్యార్థులకు గాను 3,528 విద్యార్థులు హాజరు కాగా, 510 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఐఐటి, నీట్ పరీక్షకు 2,831 మంది విద్యార్థులకు గాను,2,374 హాజరుకాగా 457 మంది విద్యార్థులు హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాలను కోఆర్డినేటర్ జయలక్ష్మి తనిఖీ చేశారు.

# అంగన్వాడీలకు న్యాయం చేసింది.. చేసేది చంద్రబాబే

**తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు.. అంగన్వాడీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన..**
**మీ డిమాండ్ల పై అసెంబ్లీలో కూడా ప్రస్తావించానన్న ఎమ్మెల్యే... పాతపాళ్యం గ్రామంలో అంగన్వాడీలకు హామీ, రోడ్ల పరిశీలన..**

**రామగిరి మేజర్ న్యూస్:** అంగన్వాడీలకు మొదటి నుంచి న్యాయం చేసింది.. చేసేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం నెమలివరం, పాతపాళ్యం గ్రామాల్లో ఆమె ఆదివారం పర్యటించారు. పలువురు నేతల ఇంట జరిగిన శుభకార్యాలలో ఆమె పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లను పరిశీలించారు. అలాగే ఇంకా నిర్మించాల్సిన రోడ్డు మార్గాల గురించి గ్రామస్థులు, టీడీపీ నాయకులతో చర్చించారు. అనంతరం అంగన్వాడీల సమస్యల గురించి స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సమస్యలపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వారు ఇప్పటికే తన దృష్టికి అనేక సమస్యలు తీసుకొచ్చారని.. వాటిని అసెంబ్లీలో సైతం ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో చర్చించినట్టు చెప్పారు. అంగన్వాడీ చరిత్రలో లేని విధంగా రెండు సార్లు వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుందన్నారు.



58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్‌ఫోన్లు అందించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తు చేశారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా దృష్టిలో ఉంచుకుని వారి ఆందోళనలు విరమించాలని కోరారు. ప్రభుత్వం ఎప్పటికీ మీ పక్షాన ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు..

## ఎమ్మెల్యే శ్రావణిశ్రీని సన్మానించిన ముస్లిం,మైనార్టీ సోదరులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ని శింగనమల కు చెందిన ముస్లిం,మైనార్టీ సోదరులు మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించడం జరిగింది.పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా శింగనమల జామీయా మసీద్ లో ఇచ్చే ఇఫ్తార్ విందుకు హాజరు కావాలని ఎమ్మెల్యేను వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం,మైనారిటీ నాయకులు నూర్ మహమ్మద్,సలీం,డీలర్ మసూద్ వలి,టిడిపి సీనియర్ నాయకులు సైదు,నన్నసాబ్, బాబావలి , రసూల్, భాషా, మహమ్మద్ ,మసూద్, ముస్లిం,మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల గతి మార్చగల శక్తి బీసీలదే

**ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దేశ సమగ్రాభివృద్ధి లో భాగస్వాములవుతూ దేశంలోని రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకుల భవిత మార్చగల శక్తి బీసీ సామాజిక వర్గాల దేనని, అట్టివారికి అత్యంత ప్రాధాన్యత ప్రాముఖ్యత అందిస్తున్న పార్టీ బిజెపి అని, బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, జిల్లా అధ్యక్షులు అనిల్ పేర్కొ న్నారు. ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షులు అంజన్ రెడ్డి అధ్యక్షతన మండల ఓబీసీ మోర్చా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నూతన మండల ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా చంద్రమోహన్ ను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరైన ఆదినారాయణ యాదవ్, అనిల్ మాట్లాడుతూ గతంలో బీసీ సామాజిక వర్గాన్ని ఓట్లు వేసే గెలిపించే వారిగా, తమ పల్లకి మూసి బోయలుగా రాజకీయ పార్టీలు పరిగణిం చేవన్నారు. విశ్వగురువుగా ప్రపంచ దేశాలను శాసించే స్థాయికి, అన్ని రంగాల్లో దేశాన్ని ప్రథమ స్థాయిలో ఉండడానికి కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అన్నారు. అలాగే రాష్ట్ర విద్యా వైద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సైతం వెనుకబడిన సామాజిక వర్గాన్ని చెందిన వ్యక్తి అని అన్నారు. వీరి నేతృత్వంలో రాష్ట్రం లోని బీసీ సామాజికవర్గ సమగ్ర అభివృద్ధికి, ఆర్థిక రాజకీయ రంగాలలో ప్రాధాన్యత కల్పించడానికి కట్టుబడి ఉన్నారన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ ప్రాధాన్యత పెంచడానికి, పార్టీ ఆశయాల సాధన, ప్రజా సమస్యల పరిష్కారానికి బీసీల సమగ్ర అభివృద్ధికి పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఓబీసీ మోర్చా కమిటీల ఏర్పాటు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం మండల బిజెపి మో ర్చా నూతన కమిటీ అధ్యక్షుడిగా చంద్ర మోహన్ ను, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ, వీరాంజనేయులు, నారాయణ స్వామి, సుధీర్, నాగరాజు, ప్రధాన కార్యదర్శులుగా సూరి యాదవ్, మహేష్, నాగభూషణం, కోశాధికారిగా రవికుమార్ లను, నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్ రెడ్డి, ఓబిరెడ్డి, ఫణీంద్ర గౌడ్, తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సత్కరించారు.



## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలు అద్భుత ఫలితాలు సాధించిన కేఎల్ఎన్ విద్యార్థులు

**90 మంది పరీక్షరాయగా.. 85 మంది ఉత్తీర్ణత**
**విద్యార్థుల కఠోర శ్రమ తోనే ఉత్తమ ఫలితాలు.. నిర్వాహకులు రమేష్**

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా సైన్ స్కూల్ ఫలితాలలో కదిరి పట్టణంలో ఉన్న కేఎల్ఎన్ సైనిక, నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడం జరిగింది. కోచింగ్ సెంటర్ నందు 90 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా అందులో 85 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, సైనిక స్కూల్ లో ప్రవేశానికి అర్హత సాధించినట్లు నిర్వాహకులు ఏ.రమేష్ తెలిపారు. ఇందులో వై.శ్రీమంత్ రెడ్డి 268/300 మార్కులు,ఆర్. జోషిత్ సాయి242, జోషిత్ శ్రీతేజ 202, సాయిమాన్విత్ 203, మోక్షిత్ రెడ్డి 197, చైతన్య రెడ్డి 182, దేవసింహ 180, రోహన్ 166, హార్దిక్ 167, గగన్162, రేవంత్నాయక్ 152 మార్కులతో క్వాలిఫై కావడం జరిగిందని వారు పేర్కొన్నారు. నిర్వాహకులు రమేష్ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన బోధించామని, విద్యార్థులు కఠోరశ్రమ, కృషి ఫలితంగానే 85 మంది విద్యార్థులు అర్హత సాధించడం గర్వ. కారణంగా ఉందన్నారు. సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. తమపై నమ్మకం ఉంచి, సెంటర్లో పిల్లలను చేర్పించి, విద్యార్థుల విద్యా ప్రగతికి పెద్దపీట వేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు సైతం కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.



## విద్యార్థుల మేధస్సుకు పదును.. హోరాహోరీగా 'రెయిన్‌బో' ఒలింపియాడ్, స్పెల్ బీ పోటీలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :దరేపటి పౌరుల మేధస్సుకు పదును పెడుతూ హైదరాబాద్‌కు చెందిన రెయిన్‌బో ఎడ్యుటెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి ఆంగ్ల భాషా ప్రతిభా పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆదివారం స్థానిక తపోవనంలోని ఏబీసీ స్కూల్ వేదికగా జరిగిన ఈ మెగా ఈవెంట్‌లో 'ఒలింపియాడ్' మరియు 'స్పెల్ బీ' పోటీలు నిర్వహించారు. హోరాహోరీగా పోటీలు ఈ పోటీల్లో అనంతపురం జిల్లాలోని 15 ప్రముఖ పాఠశాలల నుండి సుమారు 350 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్పెల్లింగ్స్, గ్రామర్ , లాజికల్ థింకింగ్‌లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి. శ్రీధర్ ఆచారి, ఈ ఈ ఎల్ ఎల్ ఫౌండర్ ఎం. వెంకటేశ్వర్లు, అసోసియేటివ్ డైరెక్టర్ రవీంద్ర రాజు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. "విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చిన్నతనం నుంచే పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే అనుభవం లభిస్తుంది," అని పేర్కొన్నారు. విజేతలకు బహుమతుల ప్రదానం పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు జోనల్ లెవల్ బహుమతులను ప్రధానం చేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ పోటీ తత్వాన్ని అలవరుచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు అనిల్, సుబ్బయ్య, నవీన్, మోక్షిత్, రాజుతో పాటు వివిధ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భగవంతుని ఎత్తుకెళ్లిన వాళ్లను భగవంతుడు కూడా కాపాడలేడు

..ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు
.. దొంగలు దొరికితే ఎవరిని వదిలి పెట్టేది లేదు తోలు తీస్తాం
... పోలీసులు కేసులు కట్టి వదిలేస్తారా?
దొంగలను పట్టుకొని పబ్లిక్‌లో ఊరేగించాలి





**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి లో గత ఏడాది అక్టోబర్ 16 అర్ధరాత్రి పురాతనమైన గణపతి ఆలయంలో రాతి గణపతి విగ్రహాన్ని అపహరించి దొంగల ముఠా ఎత్తుకెళ్తే ఇప్పటివరకు పోలీసులు కేసులు క ట్టి వదిలేస్తారా అని సిఐ రాజ్ కుమార్ ను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తీవ్రంగా మందలించారు. ఆదివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అగళి కి ఆకస్మికంగా విచ్చేసి గణపతి ఆలయాన్ని పరిశీలించి గ్రామస్తులతో దొంగిలింపబడిన గణపతి విగ్రహంపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ జడే శంకరేశ్వర స్వామికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు హారతులిచ్చి తీర్థప్రసాదాలు ఆయనకు అందజేశారు అనంతరం దేవాలయ కమిటీ ప్రముఖులు శాలువా కప్పి పూలమాలతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజును సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ భగవంతుని ఎత్తికెళ్ళిన వాళ్లను భగవంతుడు కూడా కాపాడలేదని . దొంగలు దొరికితే ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తోలు తీస్తామని అన్నారు. పోలీసులు దొంగలను పట్టుకొని గ్రామంలో బహిరంగంగా ఊరేగింపుగా నడుచుకుంటూ తీసుకెళ్లి ప్రజలకు చూపించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆదేశించారు. ఇంతకీ ఏ రోజు జరిగిందని సీసీ కెమెరాల్లో ఎవరైనా అనుమానితులను గుర్తించారా ఆరోజు ఫోన్ కాల్ డేటాను తీశారా అని సీఐ రాజ్ కుమార్ తో మాట్లాడి తెలుసుకున్నారు. నాలుగు నెలలు గడిచిన ఈ కేసులో పురోగతి ఎందుకు కనిపించడం లేదని కేసు నమోదు చేసి వదిలేస్తారా అని సిఐని ప్రశ్నించారు. ఇందుకు సి ఐ రాజకుమార్ సమాధానం ఇస్తూ ఈ కేసులో ఇప్పటి వరకు 12 మందిని విచారణ చేశామని,ఆరోజు రాత్రి రెండు వాహనాలు తిరిగాయని ఒకటి రత్నగిరి వైపు,మొరొకటి హైవే రోడ్డు వైపు వెళ్లాయని గుర్తించినట్లు తెలిపారు. త్వరలో దొంగల ముఠాని పట్టుకొని అగళి గ్రామ ప్రజలకు చూపించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పోలీసులను ఆదేశించారు. అనంతరం అగళి మెయిన్ బజార్ లోని దుకాణా దారులు రోడ్డు వెడల్పు చేయుటకు అధికారులు ఇటీవల సర్వే చేశారని తమను ఆదుకోవాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు స్పందిస్తూ మెయిన్ బజార్ రోడ్డు వెడల్పు జరిగితే గ్రామం అభివృద్ధి చెందినట్లే కదా, గ్రామం అభివృద్ధికి అందరూ సహకరించాలని, మెయిన్ బజార్లో రోజురోజుకు రోడ్డు కుచించుకొని పోవడం వల్ల పెద్ద వాహనాలు బస్సులు, లారీలు తిరగక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో చైర్మన్ కుమారస్వామి, మధు డి చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు శ్రీధర్, మార్కెట్ యార్డ్ శివ రాములు, మాజీ ఎంపీపీ బసవరాజు,అగళి సర్పంచ్ హనుమంత రాయప్ప,మాజీ సర్పంచులు రవికుమార్,శివలింగప్ప, శ్యాం భోగ ప్రకాశ్ స్వామి అగళి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# అనుమతులు లేకుండా నిర్మాణాలు..

అనంత టౌన్ ప్లానింగ్ అధికారుల తికరారు..




డ్రైనేజ్ పై ర్యాంప్ ఏర్పాటు
చలానా కట్టకుండానే సెల్లార్..
వెనకేసుకొస్తున్న 48వ సచివాలయ సిబ్బంది...






**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు అంటే నగరంలో భవనాలు నిర్మిస్తున్న యజమానులకు ఏమాత్రం ఖాతరు లేకుండా పోయింది. వారు అడిగినంత కాకపోయినా.. అంతో ఇంతో ముట్టజెప్పితే చాలు నియమాలు నిబంధనలు పాటించకుండా.. ఇష్టానుసారంగా నిర్మాణాలు సాగించవచ్చు అన్న బరితెగింపు స్పష్టంగా కనిపిస్తోంది. అందుకు ఉదాహరణే అనంతపురం 48వ సచివాలయ పరిధిలోని అరవింద్ నగర్ కమిషనర్ బంగ్లా సమీపంలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనం. వాస్తవానికి రహదారికి ఆరడుగుల ముందు వరకు స్థలం వదలాలి.. ఆ తర్వాత సెల్లార్ మొదలు ప్రతి ఫ్లోర్ కు చలాన కట్టి అనుమతులు తీసుకోవాలి. అయితే కేవలం ఫ్లోర్లకు మాత్రమే అనుమతులు తీసుకొని బాహాటంగానే సెల్లార్ తవ్వేసి యదేచ్ఛగా నిర్మాణాలు సాగిస్తున్నారు. రహదారి ముందు ఆరడుగుల స్థలాన్ని వదలకపోగా డ్రైనేజీపై ర్యాంపు నిర్మాణం చేసిన ఆ యజమాని అంటే ఎందుకో సచివాలయ సిబ్బందికి, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎక్కడలేని మమకారం. ఏమిటి ఆ మర్మం.. 48వ సచివాలయ సిబ్బంది సాగిలపడి స్వామి కేవలం పునీతులయ్యేలా ఎందుకు వ్యవహరిస్తున్నారు. ఈ బహుళ అంతస్తుల నిర్మాణం వెనుక టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్వాకం గురించి ఆధారాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.



| Parking floors | |
|---|---|
| Level | No. |
| Cellar | 0 |
| Stilt | 0 |
| U.Floors | 0 |

# నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో రాణించిన జిల్లా క్రీడాకారుడు

13వ నేషనల్ అమెచ్యూర్ చెస్ ఛాంపియన్షిప్-2026 లో రాణించిన అనంతపురం జిల్లా క్రీడాకారుడు అమ్మినేని ఉదయ్ కుమార్ నాయుడు



**అనంతపురం, మేజర్ న్యూస్ మార్చి 01:** తమిళనాడులోని హోసూర్ లో ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు అఖిల భారత చదరంగ సమాఖ్య ( ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ) వారి ఆధ్వర్యంలో తమిళనాడు స్టేట్ చెస్ అసోసియేషన్ వారు నిర్వహించిన 13వ నేషనల్ అమెచ్యూర్ చెస్ ఛాంపియన్షిప్స్ - 2026 లో అనంతపురం జిల్లా క్రీడాకారులు రాణించారు. దేశవ్యాప్తంగా ఆరు విభాగాల్లో జరిగిన ఈ ఛాంపియన్షిప్ లో అన్ని రాష్ట్రాల నుండి 1000 మంది క్రీడాకారులు పాల్గొనగా, లినేషనల్ అమెచ్యూర్ బిలో 1700 ఓపెన్ చెస్ చాంపియన్షిప్ - 2026 లో 467 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. ఇంటర్నేషనల్ ఆర్బిటర్ మరియు అనంతపురం జిల్లా సీనియర్ చెస్ కోచ్ అమ్మినేని ఉదయ్ కుమార్ నాయుడు 13వ నేషనల్ అమెచ్యూర్ బిలో 1700 ఓపెన్ చెస్ చాంపియన్షిప్-2026 లో లి7.5/9 పాయింట్లతో 6వ స్థానం కైవసంలి చేసుకున్నారు. ?4000 నగదు బహుమతిని ఆర్గనైజర్ల చేతుల మీదుగా అందుకున్నారు. చెస్ శిక్షకుడిగా, ఇంటర్నేషనల్ ఆర్బిటార్ గా, ఆర్గనైజర్ గా మంచి పేరుని సాధించి, క్రీడాకారుడిగా ఇప్పటికే వివిధ జాతీయ, అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్లో రాణించిన ఉదయ్ కుమార్ నాయుడు నేషనల్ అమెచ్యూర్ చెస్ చాంపియన్షిప్ లో ప్రతిభ చూపించి 6వ స్థానం కైవసం చేసుకున్న సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.



# పాత చెప్పుల కలెక్షన్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రికార్డ్

## సూపర్ స్పెషాలిటీ లోకి వెళితే పాత చెప్పులు దర్శనమిస్తాయి

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం

## కనీస పర్యవేక్షణ చేయని అధికారులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా జేఎన్టీయూ సమీపంలో ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పాత చెప్పుల కలెక్షన్ లో రికార్డును సృష్టించింది. ఆసుపత్రి ప్రాంగణంలోకి ప్రవేశించగానే సాధారణంగా రోగులకు అందమైన దృశ్యాలు కనిపించాలి కానీ ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం తీవ్రమైన అలసత్వం రోగులు చేసుకున్న దౌర్భాగ్యం కారణంగా వారు వదిలేసి పోయిన చెప్పులు దర్శనమిస్తున్నాయి. ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారులు తమ బాధ్యతలను ఎప్పుడో మరిచిపోయారు వారికి సంబంధించి పర్యవేక్షించాల్సిన అధికారులు ఏనాడు పర్యవేక్షించకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. కేవలం చెప్పుకోవడానికి మాత్రమే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా అని తప్ప ఇక్కడ పరిస్థితి మాత్రం అత్యంత దౌర్భాగ్యంగా తయారయింది. సంబంధిత అధికారులు వచ్చినప్పుడు వాటిపై మసకబారిన వ్యవహారంతో వారిని తప్పుదోవ పట్టించడంలో ఇక్కడి అధికార యంత్రాంగం ఎలాగూ డాక్టరేట్ పొందారు. వారి మాయలో పడి ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన పనులను పట్టించుకునే పరిస్థితి కూడా కనిపించకుండా పోయింది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు కనీసం సంబంధిత ఉన్నతాధికారిని తన పదవికి రాజీనామా చేసిందనే ఇంగిత భావన కూడా వారికి లేకుండా ఆమె తన విధులు తాను ప్రైవేటు ఆసుపత్రులలో నిర్వహించుకుంటూ కాలం గడిపేస్తున్నారు. ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో జరుగుతున్న ఎటు పాలకులు అటు అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అనే చెప్పాలి. ఇప్పటికైనా ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితులలో ఉన్న విధానాలను సంస్కృతిని పూర్తిగా మారుద్దామని కోరుకుందాం...





# నూతన గృహప్రవేశానికి హాజరైన చంద్రగిరి రాధా యాదవ్

## ఘన స్వాగతం పలికిన వైఎస్సార్సీపీ శ్రేణులు



**అనంతపురం, మేజర్ న్యూస్:** గుత్తి మండలం, తురకపల్లె గ్రామంలో అప్పిరెడ్డి రాజశేఖరరెడ్డి ఆహ్వానం మేరకు నూతన గ్రుహప్రవేశము కార్యక్రమం నకు మాజీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి అన్న ,అనంతపురము జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధ యాదవ్, సూరశింగనపల్లె గ్రామం, తురకపల్లె అప్పిరెడ్డి రాజశేఖరరెడ్డి ,అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైసీపీ మండల నాయకులు,ముఖ్య నాయకులు బారీగాతరలవచ్చినారు. కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులందరితో భక్తి శ్రద్ధలతో పాల్గొన్న సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

# ముదిగల్లు రాధాస్వామి ఆశ్రమంలో భక్తిరస సత్సంగం

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముదిగల్లు గ్రామంలోని రాధాస్వామి ఆశ్రమంలో ఆదివారం నిర్వహించిన రాధాస్వామి సత్సంగం భక్తిరసంతో నిండిపోయింది. సంత్ సద్గురు బాబా రామ్ సింగ్ జీ మహారాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. సత్సంగంలో స్వామీజీ ఆధ్యాత్మిక ప్రబోధాలు చేశారు. సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న మాంసాహార ప్రవర్తనలు, మూగజీవుల ప్రాణ విలువలను విస్మరించే ధోరణులపై ఆందోళన వ్యక్తం చేశారు. శాకాహార జీవన విధానం, ఆధ్యాత్మిక చైతన్యం ద్వారానే మానవత్వం పరిరక్షించబడుతుందని పేర్కొన్నారు. భక్తి, నైతిక విలువలు పెంపొందేలా ఇలాంటి సత్సంగాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులు స్వామివారి ఆశీర్వాదాలు పొంది ప్రసాదాలను స్వీకరించారు. పెద్ద ఎత్తున సత్సంగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాధాస్వామి భక్తాదులు గొల్ల రాధాస్వామి, పాటిల్ గోపాల్ రెడ్డి,సిబావి రాజా, ధర్మవరం శ్రీరాములు, వీరితోపాటు పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.



# క్లస్టర్ ఇంచార్జ్ శిక్షణ కార్యక్రమానికి హాజరైన భోగేశ్ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు ఆమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంచార్జ్ శిక్షణ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబును కలిసి యువగళం రథసారథి రాష్ట్ర ఇటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జ్ఞాపకార్థంగా యువగళం బుక్కును అందించడం జరిగినది. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ బోగేష్ చౌదరి కృతజ్ఞతలు తెలియజేశారు.



# దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపిన

## కే గొల్లహట్టి తెదేపా శ్రేణులు

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కే శివరాం పంచాయతీ కే గొల్లహట్టి గ్రామం నందు త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని నియోజకవర్గ రథసారతులు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి లకు సమస్యను తెలపడంతో అప్పటికప్పుడే స్థానిక ఎంపీడీవో రామారావుకు ఆదేశాలు జారీ చేయడంతో కే గొల్లహట్టి నందు బోరును వేయించడం జరిగింది. వారి ఆశీస్సులతో పుష్కలంగా బోరు బావి నందు





నీరు పడినందున వారికి కే గొల్లహట్టి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం సహకరించిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కే నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్పలకు అలానే కే గొల్లహట్టి గ్రామస్తుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు, మంత్రి నారా లోకేష్ బాబు కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. ముఖ్యంగా అసెంబ్లీ సాక్షిగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మా మడకశిర ప్రాంతానికి త్రాగునీరు సమస్య ఉందని లేవనెత్తి ప్రత్యేక నిధులు తీసుకు రావడానికి ప్రయత్నాలు చేయడం వారి సహకారంతో నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చూడడానికి ఆయన పడుతున్న తపను ఒకసారి గుర్తు చేసుకున్నారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో పంచాయతీ అధ్యక్షుడు చిక్కన్న, ఉపాధ్యాయుడు గోవిందప్ప, జయరామప్ప, మాజీ డీలర్ ఈర్మొద్దప్ప, విజయ్ కుమార్, ఎం మంజునాథ్, సిద్దేశ్వర, ముకుంద, శివన్న, బోరన్న, మంజన్న, వీరేష్, పంచాయతీ కార్యదర్శి నాగమణి మరియు గ్రామస్తులు ఉన్నారు.

# కాకినాడ బాణసంచా పేలుడు ఘటన అత్యంత దురదృష్టకరం

**గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వేట్లపాలెం బాణసంచా తయారీ కేంద్రంలో శనివారం జరిగిన భారీ పేలుడు ఘటనపై అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి భారత కార్మిక సంఘాల సమాఖ్య బి.సురేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘోర ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం, అనేకమంది తీవ్రంగా గాయపడటం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. పండుగల కోసం వెలుగులు పంచే టపాసుల తయారీ వెనుక ఇంతటి చీకటి విషాదం చోటుచేసుకోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న నిరుపేద కార్మికుల భద్రత విషయంలో యాజమాన్యం, సంబంధిత ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నా, కనీస భద్రతా ప్రమాణాలు పాటించని యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని



అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు ప్రభుత్వ ఖర్చులతో కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించి, ప్రమాదానికి కారణమైన బాణసంచా తయారీ కేంద్రం యాజమాన్యంపై, భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించడంలో విఫలమైన సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులు.. ఛలో విజయవాడ

**గాండ్లపెంట,.మేజర్ న్యూస్:** ఆగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 2వ తేదీ నుండి విజయ వాడలో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షలకు ప్రతి ఒక్క అగ్రిగోల్డ్ బాధితుడు తప్పక హాజరై జయప్రదం చేయాలని మండల అగ్రిగోల్డ్ అసోసియేషన్ సభ్యు లు తెలిపారు. ప్రభుత్వాలు మారినా అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారం కావడం లేదని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించే ఏర్పాటు చేయాలని కోరుతూ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ బాధితులందరూ చేపట్టిన నిరాహార దీక్షలకు హాజరుకావాలని, ఇదే మన ఆఖరి పోరాటం గా భావించి 5వ తేదీ గురువారం జరిగే "మహా దీక్ష " కు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పామిడి మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి షేక్ సమీవుల్లా, కోశాధికారి నాగభూషణ, కరీమున్నిసా, సమద్, ఆనందబాబు, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏ ఎల్ టి ఎస్ చైర్మన్ అనంతరాముడు జన్మదిన వేడుకలు...

## అట్టహాసంగా అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల 18వ వార్షికోత్సవ సంబరాలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల 18వ వార్షికోత్సవం, కళాశాల చైర్మన్ ఎం.అనంతరాముడు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఆర్ఎస్ ఎం. నరసింహప్ప, జేఎన్టీయూఏ రిజిస్ట్రార్ ప్రొ. యస్.క్రిష్ణయ్య విచ్చేశారు. అతిథులు, సిబ్బంది, ఆహుతులు, ఆహ్వానితులు, విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య అనంతలక్ష్మి కళాశాల చైర్మన్ అనంతరాముడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విభాగాధిపతులు, సిబ్బంది అందరూ చైర్మన్ అనంత రాముడుకి గజ మాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కళాశాల 18వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కుటాల శ్రీనివాసులు గత సంవత్సరంలో కళాశాల సాధించిన విద్యా ఫలితాలు, ప్రాంగణ నియామకాలు, పరిశోధన కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. కళాశాల అభివృద్ధికి సహకరించిన అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి నరసింహప్ప, యస్. క్రిష్ణయ్యలు మాట్లాడుతూ.. కళాశాల చైర్మన్ అనంత రాముడు విద్య అనేది వ్యాపారంగా కాకుండా ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలన్న ఉన్నతమైన ఆలోచనలతో విద్యాసంస్థలను స్థాపించి భవిష్యత్తులో ప్రపంచాన్ని పాలించే అనేకమైన కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. విజయం ఒక్కరోజులో రాదని, క్రమశిక్షణ, కష్టం, నిరంతర సాధన, పట్టుదలతోనే లక్ష్యాన్ని చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు. కళాశాల చైర్మన్ అనంతరాముడు 18వ వార్షికోత్సవం సందర్భంగా విచ్చేసిన ముఖ్య అతిథిలకు, తల్లిదండ్రులకు హృదయ పూర్వక





స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాదని అది మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ఒక పవిత్రమైన సాధనం అని విద్యార్థి ఎంత తెలివైనవాడైనా క్రమశిక్షణ లేకపోతే జీవితంలో పెద్ద విజయాలు సాధించలేడని, సమయం వృథా చేసినవాడు జీవితాన్ని వృథా చేసుకున్నట్లే కనుక సోషల్ మీడియా మొబైల్ ఫోన్లను కాలక్షేపానికి కాకుండా సరైన మార్గంలో వినియోగించుకొని వాటిని మీ కలలను నిజం చేసే సాధనంగా మార్చుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో సమయపాలన చాలా అవసరమని మీకైనా నాకైన అందరికీ సమయం 24 గంటలే మాత్రమే కానీ విజయం సాధించే వారు. ఆ 24 గంటలను ఎలా వినియోగించుకుంటారన్నదే తేడా కాబట్టి ప్రతి నిమిషాన్ని విలువైనదిగా భావించి మీ జీవితానికి లక్ష్యాన్ని ఎంచుకోవాలి ఆ లక్ష్య సాధనలో ముందుకు సాగాలి, దానిని సాధించేవరకు నిరంతర కృషి చేయాలని, కళాశాల యాజమాన్యం విద్యార్థుల కోసం కల్పించబడిన అన్ని రకాల సౌకర్యాలు వినియోగించుకొని ఉన్నత శికరాలకు చేరుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి వెనుక ఒక కుటుంబం ఉంటుంది. తల్లిదండ్రుల ఆశలు, త్యాగాలు, కష్టాలు ఇవన్నీ మీ విజయంతోనే ఫలిస్తాయని మీ ఈ విజయాలను మీ తల్లిదండ్రులకు అంకితం చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమేష్ నాయడు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని, నూతన ఆవిష్కరణలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని అపుడే సమాజానికి ఉపయోగపడగలరని తెలియజేసారు. నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా. ఎం. సురేంద్ర నాయుడు మాట్లాడుతూ.. మారుతున్న విద్యా ప్రపంచానికి అనుగుణంగా కళాశాలలో సిలబస్ తో పాటు పరిశ్రమల అవసరాలు, టెక్నాలజీ మార్పులు, గ్లోబల్ పోటీ ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని మన చైర్మన్ నాయకత్వంలో అప్డేటెడ్ స్కిల్సు విద్యార్థులకు అందించి వారిని భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేసామని పేర్కొన్నారు. కళాశాల అకాడమిక్ టాపర్స్ గా వచ్చిన విద్యార్థుల తల్లి దండ్రులను సన్మానించారు. అలాగే కళాశాల 18వ వార్షికోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను, వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేసారు. తర్వాత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ముఖ్యంగా విధ్యార్థినిలు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుటాల లక్ష్మణ్ సన్మానం

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం నమోదులో భాగంగా నాలుగు రోజుల్లోనే 250కి పైగా జనసేన ఉద్యమి సభ్యత్వాలు నమోదు చేసిన కుటాల లక్ష్మణ ను జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్, సీనియర్ నాయకులు మంచి శివశంకర్, కార్యకర్తలు కదిరి జనసేన పార్టీ కార్యాలయంలో శాలువా కప్పి, పూలమాల వేసి సన్మానించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లడంలో జనసేన సాదక్ లు కృషి చేయాలని, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నకార్యకర్తలను గుర్తించి జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం నమోదు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన సభ్యత్వం ఉన్నవారికి ప్రాధాన్యత కల్పిస్తుందని లక్ష్మణ కుటాల చేసిన విధంగానే ప్రతి ఒక్కరూ కదిరి జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిన్నపరెడ్డి , పొరకల రాజేంద్ర ప్రసాద్, గుంత ప్రతాప్ ,అంజిబాబు, రాజేంద్ర ప్రసాద్, చక్రి ,సోము ,సాయి,గణేష్ , విజయ్ తదితరులు పాల్గొని లక్ష్మణకు అభినందనలు తెలియజేశారు.




# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై శాసనసభలో చర్చించండి...

## శాసనసభ్యులకు ఏపీ టిఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ వినతి పత్రం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, సింగనమల శాసనసభ్యురాలు కుమారి బండారు శ్రావణి కి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 అనంతపురం జిల్లా శాఖ పక్షాన మెమొరాండం అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదని గత పాలనా విధానాలే విద్యాశాఖలో నేటికీ అమలవుతున్నాయని తెలియజేశారు. తక్షణం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పై శాసనసభలో చర్చించాలని తక్షణం ప్రభుత్వం స్పందించాలని పలు డిమాండ్లతో కూడిన మెమొరాండం ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటసుబ్బయ్య, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయక్ నాయకులు సత్య ప్రసాద్,ఆంజనేయులు నాయక్,వజీర్ భాషా, నాగరాజు, శ్రీనివాసులు, బాలనల్లప్ప, నరసింహులు, సూర్యనారాయణ,రామకృష్ణ, వెంకట్ రాముడు నాయక్, జగన్, వెంక నాయక్, మురళీకృష్ణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పూర్వ విద్యార్థుల కలయిక ఒక కన్నుల పండువగా మారింది. సుమారు 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఈ సందర్భంలో వారు తమ తమ ప్రస్తుత స్థితిగతులను ఆత్మీయంగా పంచుకున్నారు. ఆదివారం 2006-08 బయో కెమిస్ట్రీ విభాగంలో చదివిన పూర్వ విద్యార్థులు బయో కెమిస్ట్రీ విభాగంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2006 బ్యాచ్ కు చెందిన మోహన్ బాబు బెంగళూరులోని ఒక ప్రముఖ సంస్థలో శాస్త్రవేత్త (సైంటిస్ట్)గా పనిచేస్తుండగా, డాక్టర్ మారుతి హర్యానాలోని సెంట్రల్ యూనివర్సిటీలో హెచ్ఓడీగా విధులు నిర్వర్తిస్తున్నారు. శివాజీ, రవికుమార్, సురేంద్ర, వన్నూరు స్వామీలు తదితరులు ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో క్రియాశీలక పదవుల్లో ఉన్నట్లు తెలిపారు. 2007 బ్యాచ్కు చెందిన గణేష్ తిరుమణి తదితరులు ప్రభుత్వ సచివాలయాల్లో, ఇతర విభాగాల్లో కీలక హోదాల్లో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. 2008 బ్యాచ్ కు చెందిన గోపాల్ కంటి వైద్య సహాయ నిపుణుడిగా సేవలందిస్తూ ఐ మిత్ర సంస్థను స్థాపించి ఉచిత కంటి పరీక్షలు, కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మురళీకృష్ణ, శివకృష్ణ, ఫ్యాన్సీ ప్రియాంక, ఉచ్చురప్ప, ఓబుల్ రెడ్డి తదితరులు కూడా ప్రభుత్వ సంస్థల్లో క్రియాశీలక పదవుల్లో కొనసాగుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ గురువులు డా. ధనుంజయ, డా.జి.ఎల్.ఎన్. ప్రసాద్, డా.శివచంద్ర, డా.పి. పద్మశ్రీ ప్రిన్సిపాల్ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే సంవత్సరంలో అన్ని బ్యాచ్ల విద్యార్థులు కలిసి మరింత విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అల్యూమ్ని టీమ్ వెల్లడించింది.

# డ్రోన్ల ద్వారా గ్రామాల్లో ప్రత్యేక నిఘా...

## నేరాలపై ప్రజలకు అవగాహన.. సిఐ జనార్ధన్..



**లేపాక్షి మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీకేవి మహేష్ పర్యవేక్షణలో హిందూపురం రూరల్ పరిధిలో నేరాలు పై ప్రజలకు రూరల్ సీఐ జనార్దన్ అవగాహన కల్పించారు , కొండూరు అటవీ ప్రాంతంలో డ్రోన్ల ద్వారా ప్రత్యేక నిఘా పెట్టారు, ఆదివారం సాయంత్రం లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండూరు గ్రామంలో ఎస్.ఐ. నరేంద్ర , సిబ్బందితో కలిసి గ్రామసభ నిర్వహించి. ఈ గ్రామసభలో గ్రామ ప్రజలకు ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, అక్రమ కార్యకలాపాలు, శాంతి భద్రతలకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసులతో ప్రజలు సమన్వయంతో పనిచేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం, ట్రాఫిక్ నిబంధనలు మరియు భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో సంబంధించిన నివారణ చర్యలపై కూడా స్పష్టంగా అవగాహన కల్పించారు.ప్రజలకు మరింత సులభంగా అర్థమయ్యే విధంగా మరియు దీర్ఘకాలిక ప్రభావం కోసం, నేరాలపై అవగాహన సందేశాలు మరియు జాగ్రత్తల సూచనలతో కూడిన ఫ్లెక్సీల రూపంలో బ్యానర్ను గ్రామసభ నిర్వహించి ప్రజలకు వివరించారు. గ్రామసభ ముగిసిన అనంతరం, ఆ ఫ్లెక్స్ బ్యానర్ను గ్రామంలో ప్రముఖ ప్రదేశంలో ఏర్పాటు చేసి, ప్రజలు తరచుగా చూసి ఆ సూచనలను పాటించే విధంగా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో నేరాలపై అవగాహన పెంచడంతో పాటు, పోలీస్--ప్రజల మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు నిత్యవసరాలు పంపిణీ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి అలాగే ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. మల్లీశ్వరి ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అనంతపురంలోని నగర శివారు ప్రాంతాల్లో ఉన్న ఎంపిక చేసినటువంటి 11 కుటుంబాల మహిళలకు ఆదివారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో 26 రకాల నిత్యవసర వస్తువులను వారు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థికసాయం.**

**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చత్రం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త విజయ్ కుమార్ పక్షపాతం వ్యాధి తో మంచానికి పరిమితమై, కుటుంబ పోషణకు కూడా ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయాన్ని స్థానిక తెదేపా నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వివరించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెంటనే కార్యకర్త విజయ్ కుమార్ సతీమణి పిలిపించి జరిగిన విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని విజయ్ కుమార్ సతీమణి భావోద్వేగంతో చెప్పిన మాటలు విన్న ఎం.ఎస్.రాజు చలించిపోయారు. వెనువెంటనే సొంత నిధులు లక్ష రూపాయల చెక్కును విజయ్ కుమార్ సతీమణికి అందజేశారు. మీ కుటుంబానికి తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, కార్యకర్తలను ఆదుకోవడం తన కర్తవ్యమని ఆమెకు ఎం.ఎస్.రాజు భరోసా ఇచ్చారు. ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబాన్ని లక్ష రూపాయలతో ఆదుకున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు విజయ్ కుమార్ భార్య, కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అక్రమ ఉద్యోగులపై కోరడా విధించేందుకు సిద్ధం..!

**ఇద్దరు అక్రమ ఉద్యోగులపై మెమోలు జారీ**
**పొంతనలేని సంజాయిషీ ఇచ్చిన ఆ ఇద్దరు ఉద్యోగులు**
**చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపిన ప్రిన్సిపాల్**
**లోకల్ నిరుద్యోగులకు అవకాశం దక్కే అవకాశం?**
**తప్పులు ఉన్నా కూడా చర్యలు వొద్దు అంటూ కొంధరితో ఒత్తిడి**
**అనంత నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకు పోరాడుతామని**
**ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి స్పష్టం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అనంతపురం వైద్య కళాశాల అక్రమ ఉద్యోగుల విషయం లో ఎట్టకేలకు కళాశాల అధికారులు అతి కష్టం మీద ఇద్దరు అక్రమ ఉద్యోగులకు మెమోలు జారీ చేశారు . ఏ.మూర్తి ల్యాబ్ టెక్నీషియన్ మరియు పి. ఓబులేసు కు తక్షణమే వివరణ ఇవ్వాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అభ్యర్థి అయిన మూర్తి అనే వ్యక్తి అనంతపురం జిల్లా లోకల్ మరియు లోకల్ జోన్ కూడా కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో ఇతర జోన్ కు సంబంధించిన మూర్తి కు ఏవైనా ఆధారాలు ఉంటే సమర్పించాలని మెమో జారీ చేశారు. తన గుట్టు బయట పడటం తో అయోమయం లో పడిన సదరు అభ్యర్థి రాజకీయ నాయకులు తో ఒత్తిడి చేసే ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. తను ఇచ్చిన వివరణ కూడా పొంతన లేని జవాబులు ఇవ్వడం తో ఏ మూర్తి అనే వ్యక్తి అక్రమ మార్గం ద్వారా నియామకం అయినట్టు రుజువైనట్టు కళాశాల వర్గాలు లోగుట్టు. ఇతనితో పాటు పి ఓబులేసు అనే ల్యాబ్ టెక్నీషియన్ 2007 లో నియామకం అయి 2010 లో డీ ఎం ఎల్.టి కోర్సు పూర్తి చేశాడు అనే విషయం లో అతను కూడా ఇచ్చిన మెమో కు పొంతన లేకుండా కొంధరి పెద్దమనుషుల అండదండలతో చర్యలు నిలుపుదలకు ప్రయత్నిస్తున్నాడని సమాచారం . ఇతను నియామకం అయిన సమయం లో డి ఎం ఎల్ టి కోర్సు పూర్తి చేయలేదని రుజువు అయింది. తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ కు ఫైల్ పంపడం జరిగింది అని ప్రిన్సిపాల్ విజయశ్రీ లేఖ ద్వారా వివరించుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ద్వారా త్వరలో ఉద్యోగ తొలగింపులు చేపడతామని అధికారికంగా తెలియజేశారు. తప్పులు ఉన్న కూడా చర్యలు తీసుకోవద్దు అంటూ కొంధరి పెద్దమనుషుల తీరు వ్యాఖ్యలు అనంత నిరుద్యోగుల లో నిరాశ వ్యక్తం చేస్తున్నారు.ఇదే విషయంలో కళాశాల అధికారులపై అనుమానాలు వ్యక్తం అవ్వడం తో వీరి మరిన్ని పూర్తి వివరాలు తో ఈ ఇద్దరిని తక్షణమే తొలగించేందుకు జిల్లా కలెక్టర్ ను కలిసి పూర్తి వివరాలు నేడు సమర్పించడం జరుగుతుందని ~~ాదీ నేతలు స్పష్టం చేశారు . ఈ ఇద్దరిని తొలగించేవరకు ఆందోళనలు తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఇది ఇలా ఉండగా కళాశాల కార్యాలయం లో ఈ అక్రమ నియామకాలు పై డబ్బులు తీసుకున్న సిబ్బందికి తొలగింపు చర్యలు మింగుడుపడటం లేదని సమాచారం. త్వరలో కళాశాల లో ఇతర అక్రమాలకు పాల్పడిన కార్యాలయ సిబ్బంది పై ఆధారాలతో ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్న ఏఐఎస్బి రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వీ తదితర బృందం. నిరుద్యోగుల జీవితాలతో వెలుగులు నింపాలని అదే లక్ష్యం గా పోరాడుతామని అధికారికంగా తెలియజేశారు.



OFFICE OF THE ADDL.DME / PRINCIPAL, GOVT. MEDICAL COLLEGE
ANANTAPURAMU.

Rc.No.897/E3/GMC/ATP/2025. Dt.23.02

Sub:- GMC, Anantapur - Certain complaint received from Sri.M.Pr State Secretary, AISB against Sri.A.Murthy, Lab Technician (AP GMC, Ananthapuramu - Remarks called for - Regarding.

Ref:- Complaint received from Sri.M.Prudhvi, AISB Saradha Nagar 2nd Ananthapuramu dated 11.02.2026

Vide reference cited, Sri.M.Prudhvi, State Secretary, AISB has complaint against Sri.A.Murthy, Lab Technician (APCOS), Govt. Medical C Ananthapuramu and stating that the above individual was appointed a Technician in the year 2002, but records indicate that he was not a local candid Ananthapuramu district at the time of appointment and requested to termination proceedings as per rules.

In view of the above, Sri.A.Murthy, Lab Technician (APCOS), Ananthapuramu is instructed submit your detailed explanation. A copy of com is herewith enclosed.

This may be treated as most urgent and furnish reply immediately.

//Attested//
Administrative Officer

Sd/- Dr.M.Vijayasree, MD,
Addl.DME/Principal,
Govt. Medical college,
Anantapur



OFFICE OF THE ADDL.DME / PRINCIPAL, GOVT. MEDICAL COLLEGE,
ANANTAPURAMU.

Rc.No.897/E3/GMC/ATP/2026 Dt.23.02.2026

Sub:- GMC, Anantapur - Certain complaint received from Sri.M.Prudhvi, State Secretary, AISB against Sri.P.Obulesu, Lab Technician (APCOS), GMC, Ananthapuramu - Remarks called for - Regarding.

Ref:- Complaint received from Sri.M.Prudhvi, AISB Saradha Nagar 2nd Cross, Ananthapuramu dated 11.02.2026

Vide reference cited, Sri.M.Prudhvi, State Secretary, AISB has raised complaint against Sri.P.Obulesu, Lab Technician (APCOS), Govt. Medical College, Ananthapuramu and stating that the above individual has not having qualification at the time of appointment of Lab Technician post and continue in the Lab Technician post and requested to terminate of Sri.P.Obulesu, Lab Technicians (APCOS), GMC, Ananthapuramu.

In view of the above, Sri.P.Obulesu, Lab Technician (APCOS), GMC, Ananthapuramu is instructed submit your detailed explanation. A copy of complaint is herewith enclosed.

This may be treated as most urgent and furnish reply immediately.

//Attested//
Administrative Officer

Sd/- Dr.M.Vijayasree, MD,
Addl.DME/Principal,
Govt. Medical college,
Ananthapuramu

To
Sri.P.Obulesu, Lab Technician(APCOS), Central Lab OGH Ananthapuramu.
Copy to the HOD concerned.
Copy to Sri.M.Prudhvi, Sharadha Nagar 2nd cross, Ananthapuramu.

# మెడికల్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్న రాయుడు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మెడికల్ మాఫియాను నియంత్రించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మాఫియాను అరికట్టి పేద ప్రజలను కాపాడాలని సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి బి చెన్న రాయుడు ఆరోపించారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవసరం లేని పరీక్షలు, అధిక బిల్లులు, కమీషన్ల కోసం రోగులను ఒక ఆసుపత్రి నుంచి మరొక ఆసుపత్రికి తరలించడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని సాధారణ జ్వరం, చిన్న అనారోగ్య సమస్యలకే భారీ స్కాన్లు, టెస్టులు సూచించడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగుల కుటుంబ సభ్యులను భయపెట్టి అధిక మొత్తాలు వసూలు చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఆసుపత్రుల బిల్లింగ్ విధానంపై ప్రత్యేక ఆడిట్ చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారిపై లైసెన్సులు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం పారదర్శక వైద్య సేవలు అందేలా హెల్ప్‌లైన్ నంబర్లు ప్రకటించి, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య రంగంలో నైతిక విలువలు కాపాడితేనే ప్రజల విశ్వాసం నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత కారణంగా రోగులు ప్రైవేట్ మెడికల్ షాపుల్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని తెలిపారు. పేరులేని, నాణ్యతలేని మందులు కొనుగోలు చేసి రాష్ట్రంలో పేరుమోసిన మెడికల్ స్టోర్లలో లేబుళ్లు మార్చి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని వీటిని నియంత్రించడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆరోపించారు. ఈ మెడికల్ మాఫియాను నియంత్రించడానికి సిపిఐ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టిందని ప్రజలు కూడా సిపిఐ పార్టీ చేపట్టిన ఆందోళనకు సంపూర్ణంగా మద్దతు ఇచ్చి మెడికల్ మాఫియాను నియంత్రించడానికి సహకరించాలన్నారు.

# అమరాపురం మండల వక్కలిగ వర్గం డైరెక్టర్లు ఎంపిక



**అమరాపురం మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గం వక్కలిగసంఘం అధ్యక్షుని ఎంపిక కోసం నూతన కార్యవర్గాన్ని ప్రతి మండలం నుండి ఆరు మంది డైరెక్టర్లను ఎంపిక చేసుకోవడానికి పిలుపునివ్వడం విధితమే. ప్రస్తుతం హేమావతి గ్రామంలో వక్కలిగ సంఘం ముఖ్య నాయకులు ఆదివారం ప్రత్యేక సమావేశంను సిద్దేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం వద్ద వక్కలిగ కుల బంధువులు నిర్వహించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ మడకశిరలో నియోజకవర్గస్థాయి కుంచిటిగ కుల బంధువుల సముదాయ సంఘంలో అమరాపురం మండలం నుండి ఎంపిక చేయాల్సి ఉన్నందున దీనిపై చర్చించడం జరిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కుల పెద్దల సమక్షంలో డైరెక్టర్లుగా బసవనపల్లి రంగారెడ్డి, హేమావతి మంజునాథ్ రెడ్డి, నిద్రగట్ట శ్రీనివాస్, అగ్రహారం నాగరాజు, తమ్మడేపల్లి అనిల్ కుమార్, పుల్లికుంట గాలి దానేగౌడ్ లను స్టీరింగ్ కమిటీ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోఎంపిక చేసినట్లు పత్రిక ప్రకటన ద్వారా వారు తెలిపారు.

## చలో ఢిల్లీ విజయవంతం చేయండి..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేస్తూ, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘురామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ.. టెట్ నోటిఫికేషన్ కు ముందు నియామకాలు పొందిన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో మార్చి నెల 10వ తారీఖున దేశ రాజధాని జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అధిక స్థాయిలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర జీవో ల కమిటీ మెంబర్ గురురాజా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవి,జిల్లా సబ్ కమిటీ సభ్యులు డేనియల్, రామాంజనేయులు, సుభద్ర, రామకృష్ణ, సూర్యనారాయణ, శేషపణీరాజు, ఓబన్న, రంగనాయకులు, రవి, రాష్ట్ర కౌన్సిలర్లు జె వెంకటేశులు, పుల్లయ్య, ఓబుళేసు, కె. వెంకటేశులు, అనిల్ కుమార్, శివారెడ్డి, జిల్లా ఆడిట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, కల్చరల్ కమిటీ మెంబర్ గోపాల్ నాయక్, వివిధ మండల బాధ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకడంపును సీజ్ చేసిన పోలీసులు

**రాయదుర్గం గ్రామీణ సీఐ కే.వెంకటరమణ పర్యవేక్షణలో ఇసుక డంపును సీజ్ చేసిన పోలీసులు**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని అక్రమంగా ఇసుక డంపును సీఐ వెంకటరమణ పర్యవేక్షణలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపును సీజ్ చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు..

## హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా ఆదివారం గోరంట్లలోని హెచ్పీ పెట్రోల్ పంప్ వద్ద పెనుకొండ డిఎస్పీ నరసింగప్ప సిఐ శేఖర్, ఎస్సై నిర్మల సిబ్బంది కలసి హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ప్రాణాలు చాలా విలువైనావని మీపై ఆధారపడిన వారికీ అన్యాయం చేయకుండా చిన్న నిర్లక్ష్యనికి మీరు బలి కాకుండ ఉండాలంటే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. 22మందికి హెల్మెట్ లను వారి డబ్బుతో కొనించడం జరిగింది.



## హనుమంత వాహనంపై లక్ష్మీనరసింహుడు



**చిలమత్తూరు మేజర్ న్యూస్ :-** మండల కేంద్రంలో గల శ్రీ భూనీలా సమేత లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి స్వామివారికి అభిషేక అర్చనలు మహిళలచే లక్ష్మీనరసింహస్వామికి మరియు ఆంజనేయస్వామికి దీపోత్సవం నిర్వహించడం జరిగింది సాయంత్రం స్వామివారిని హనుమంత వాహనోత్సవం పై పురవీధుల గుండా ఊరేగించనున్నారు.

## రైతులకు చాప్ కట్టర్ మిషన్ల పంపిణీ కార్యక్రమం



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో మండల రైతులకు చాప్ కట్టర్ల మిషన్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని మెలవాయి గ్రామానికి చెందిన సరస్వతమ్మ, కళ్ళు మరి గ్రామానికి చెందిన నరసింహమూర్తి రేకులకుంట గ్రామానికి చెందిన వెంకటరెడ్డి, ఏ ఆర్ రొప్పం గ్రామానికి చెందిన రామచంద్రప్ప లకు చాప్ కట్టర్ల మిషన్లను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప,, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీత...



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం, నసనకోట గ్రామంలోని శ్రీ అతకల్లపట్నం పెదయ్య స్వామి వారి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ట మరియు పెద్దపరుష మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ హాజరయ్యారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ఘన స్వాగతం పలికారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి సవిత

గోరంట్ల, మేజర్ న్యూస్ : నూతన దంపతులను రాష్ట్ర చేనేత జోళి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆశీర్వదించారు. మండల పరిధిలోని రెడ్డి చెరువుపల్లి మాజీ సర్పంచ్ నిడుమామిడప్ప కుమార్తె మౌనికతో పరిగి మండలం శ్రీరంగరాజు పల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వడ్డే విష్ణు వివాహం ఈ నెల 27జరగగా బిజీ షెడ్యూల్ కారణంగా రాలేకపోవడంతో వడిపల్లిలో నీడిమామిడి ఇంటికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రెడ్డి చెరువు పల్లి స్టోర్ డీలర్ రమణ కుమార్తె ప్రియాంక జన్మదిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి మంత్రి కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, కార్యదర్శి నరేష్, పసుపు లేటి శ్రీనివాసులు, స్టోర్ డీలర్ రమణతో పాటు స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనంతపురంలో జిల్లా క్రీడా మహోత్సవాలకు ఘన ఆరంభం!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురము జిల్లాలో మద్యం నిషేధం సుంకాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా క్రీడా మహోత్సవం 2026కు ఈరోజు ఘనంగా శ్రీకారం చుట్టారు. మద్యం నిషేధం మరియు సుంకాల శాఖ ఉప కమిషనర్ పి. నాగమద్దయ్య జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో సుంకాల అధికారి బి. రామమోహన రెడ్డి, ఎస్. గోవింద నాయక్, సహాయ సుంకాల అధికారులు బి. నరసింహులు, ఎస్. రేవతి, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లా మద్యం నిషేధం మరియు సుంకాల కార్యనిర్వాహక అధికారుల సంఘం అధ్యక్షుడు కె. జయనాథ రెడ్డి, కార్యదర్శి ఎస్. జకీర్ హుస్సేన్, జిల్లా కానిస్టేబుళ్లు మరియు ప్రధాన కానిస్టేబుళ్ల సంఘం అధ్యక్షుడు బి. మోహన్, కార్యదర్శి బి.జి. రాజగోపాల్, కిరణ్, రమేష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.
ప్రధాన అతిథి ఇతర అధికారులతో కలిసి జెండా ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ క్రీడా వేడుకల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి, ఐక్యత, క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. పరస్పర గౌరవంతో, ఆరోగ్యకరమైన పోటీ భావనతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. శాఖ సిబ్బందిలో ఐక్యత, సౌహార్దత, శారీరక దృఢత్వం పెంపొందించడమే ఈ క్రీడా మహోత్సవాల ముఖ్య లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైన ఈ క్రీడా పోటీలు విజయవంతంగా కొనసాగనున్నాయి.



## అట్టహాసంగా మధు రాయల్ కుమార్తె డాక్టర్ సాయి దీక్షిత జన్మదిన వేడుకలు...

**56 మంది చిన్నారులకు రూ పదివేల చొప్పున ఆర్థిక సహాయం**
**మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందజేత..**
**ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు..**
**300 మంది ముస్లిం పేదలకు రంజాన్ తోఫా పంపిణీ..**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురంలో తల్లి లేదా తండ్రి లేని పిల్లలకు 40వ డివిజన్ కార్పొరేటర్ నలబోలు శ్రీలక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ నలబోలు మధు రాయల్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 10,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. 40 వ డివిజన్ కార్పొరేటర్ నలబోలు శ్రీలక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ నలబోలు మధు రాయల్ కుమార్తె డాక్టర్ సాయి దీక్షిత పుట్టినరోజు సందర్భంగా ఆజాద్ నగర్ లో వారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తల్లి లేదా తండ్రి లేని 56 మంది చిన్నారులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు భర్తను కోల్పోయిన ఇద్దరు వితంతువులకు ఒక్కొక్కరికి 10000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే మహిళలకు ఉపాధి కోసం కుట్టుమిషన్లు అందించారు. పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేస్తున్న మైనారిటీ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆజాద్ నగర్ కు చెందిన టిడిపి మైనార్టీ నాయకుడు ఇనైతుల్లా ఆధ్వర్యంలో 300 మంది ముస్లిం పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అనంత నగరం అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని టిడిపి నాయకులు ఇనాయతుల్లా చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మున్నా నగర్ రమేష్ చేపల హరి తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ట్స్ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పభుత్వ ఆర్ట్స్ కళాశాల 1976 బ్యాచ్ విద్యార్థులు కళాశాలలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. 1976లో సిపిజెడ్ గ్రూప్ నుంచి దాదాపుగా 21 మంది విద్యార్థులు చదువుకున్నారు. విద్యాభ్యాసం జరిగి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులందరూ హాజరై కళాశాలతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలను అభిరోహించారని గుర్తు చేశారు. తమ అధ్యాపకులైన వాసుదేవరావు, సుబ్బన్న, మాధవరావు, కృపాకర్, శ్రీనివాస్ శెట్టి, లక్ష్మీనారాయణ వంటి వారిని గుర్తు చేసుకున్నారు. ఈ బ్యాచ్ కు చెందిన డి. ప్రవీణ డిస్ట్రిక్ట్ జడ్జిగా పనిచేసి ప్రస్తుతం ఆమె మానవ హక్కుల కమిషన్ సభ్యురాలుగా ఉండటం మాకు గర్వంగా ఉందన్నారు. తమ అందరి ఇష్ట గురువైన వాసుదేవరావు పేరున ఎండోమెంట్ బహుమతి ఇవ్వడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం సమావేశాన్ని నిర్వహించడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీకి ధన్యవాదాలు తెలియజేశారు.




## బిజెపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా హరిష్ నియామకం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా హరీష్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎంపికపై సహకరించిన శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు సునీల్ రెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు కుల్లాయప్ప యాదవ్, పూర్వ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ అదేవిధంగా మా పెనుగొండ అసెంబ్లీ బిజెపి నాయకులకు, గోరంట్ల మండల బిజెపి నాయకులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.



## ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన జి సంతోష్ కుమార్ ఎన్నికపై హర్షం

– సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సభ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన జి. సంతోష్ కుమార్‌కు ఘన అభినందన సభ ఆదివారం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్--ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘన అభినందన సభ నిర్వహించారు. సభకు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ, యువజన సమస్యల పరిష్కారానికి పోరాట పటిమతో ముందుకు సాగుతున్న నాయకత్వానికి ఇది గౌరవప్రదమైన గుర్తింపని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగం, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాలపై యువతను సంఘటితం చేసి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ సహాయ కార్యదర్శి మల్లికార్జున గారు మాట్లాడుతూ, జి. సంతోష్ కుమార్ నాయకత్వంలో ఏఐవైఎఫ్ మరింత శక్తివంతంగా మారి యువజన హక్కుల సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి రమణయ్య , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేశ్, ఏఐవైఎఫ్ నాయకులు ధనుదేవ, శ్రీనివాస్, అలాగే ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట నాయక్, మంజునాథ్, చందు, సమీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.అభినందన సభలో జి. సంతోష్ కుమార్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. తనపై నమ్మకం ఉంచిన పార్టీ మరియు యువజన నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్రవ్యాప్తంగా యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.

## శ్మశాన వాటికల కోసం యాత్రను విజయవంతం చేయండి

మార్చి 5న కళ్యాణదుర్గం నుండి ప్రారంభం...
16న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** చస్తే పూడ్చుకోవడానికి శ్మాశానాలు కరువయ్యాయని ఉద్యమాలు చేయాల్సి వస్తోందని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. ఆదివారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు శ్మాశాన వాటికల సాధన కోసం జీపు యాత్ర నిర్వహిస్తున్నట్లు వివిధ కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి బి.సురేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు, ఐఎంఎం బాషా, బేడ బుడగ జంగం రాష్ట్ర కార్యదర్శి శిరిశాల అంజి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక టివి రెడ్డి, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పూసల హనుమంతు, రాయలసీమ విద్యావంతల వేదిక వెంకటేష్ అనంత పరక్షణ వేదిక సోమర రాహుల్, మాదిగ హక్కుల పోరాట సమితి చియ్యేడు నారాయణస్వామి, నవయువ సమాఖ్య విశ్వనాథు మాట్లాడారు. జీపు యాత్ర మార్చి 5న కళ్యాణదుర్గం నుంచి ప్రారంభించి 14 నియోజకవర్గాల్లోను కొనసాగుతోందని తెలిపారు. అదే విధంగా 16న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే శ్రీ సత్య సాయి, అనంతపురం కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేపడుతున్నట్లు జీపు యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జేఏసీ నాయకులు ఈశ్వరయ్య, అదాం, లక్ష్మణ, హరిబాబు, కేశగాళ్ల ప్రసాద్, ఆనంద్, సురేష్, ఆది, కదిరప్ప, సుధాకర్, పెద్దన్న, శ్రీరాములు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ హక్కుల సాధనకు కూటమి ప్రభుత్వం మెడలు వంచుదాం

- నీటి కోసం పోరాడకుంటే భవిష్యత్ తరాలకు నష్టం
- గ్రేటర్ రాయలసీమ వాసులుగా ముందుకు కదులుదాం
- ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచుతున్నా పట్టించుకోని సీఎం చంద్రబాబు
- రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పనులు తక్షణం ప్రారంభించాలి
- హంద్రీనీవా సామర్థ్యాన్ని 11,500 క్యూసెక్కులకు పెంచాలి
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్
- కడపలో 'రాయలసీమ లిఫ్ట్'పై భవిష్యత్ కార్యాచరణ సమావేశం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వం మెడలు వంచేలా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు రాయలసీమ ఎత్తిపోతల పథకం ఓ వరమని అన్నారు. నీటి కోసం ఇప్పుడు పోరాడకపోతే భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోతాయని తెలిపారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్న డిమాండ్‌తో ఆదివారం కడపలోని మేడా కన్వెన్షన్ హాల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అధ్యక్షులు, వైసీపీ సమన్వయకర్తలు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను ప్రజా ఉద్యమంగా మార్చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి భవిష్యత్ కార్యాచరణ, ఉద్యమ రూపకల్పనపై చర్చించారు. కృష్ణా జలాల పరివాహక ప్రాంతానికి చంద్రబాబు చేస్తున్న ద్రోహాన్ని కలిసికట్టుగా తిప్పికొడదామని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం






దశాబ్ధాలుగా సాగు, తాగునీటి కష్టాలు ఎదుర్కొంటోందన్నారు. ఇక్కడ వలసలు, రైతుల ఆత్మహత్యలు ఆపడం కోసం ఎంతో మంది పోరాటాలు చేశారని గుర్తు చేశారు. దాని ఫలితంగానే నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్ఆర్‌బీసీ, తెలుగు గంగ, హెచ్ఎన్ఎస్ఎస్, జీఎన్ఎస్ఎస్ వంటి ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రభుత్వాలు అక్రమంగా ప్రాజెక్టులు కడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచి 129 టీఎంసీల సామర్థ్యాన్ని ఏకంగా 229 టీఎంసీలకు పెంచుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 8 టీఎంసీలు తీసుకెళ్తోందన్నారు. ఇలాంటి తరుణంలో పోరాడాల్సిన ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని తెలిపారు. చంద్రబాబుకు రాష్ట్ర ప్రయోజనాల కన్నా వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలే ఎక్కువయ్యాయని ఆరోపించారు. ఇలాంటి తరుణంలో ప్రజలే పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి పీసీపీ అధ్యక్షుడిగా ఉంటూనే పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుడితే చంద్రబాబు సీఎం అయ్యాక ఈ పథకానికి సమాధి కడుతున్నారని మండిపడ్డారు. శ్రీశైలం నుంచి రోజుకు 3 టీఎంసీలు చొప్పున తీసుకెళ్లేలా రాయలసీమ లిఫ్ట్‌ను రూపొందించినట్లు తెలిపారు. 2024 వరకు రాయలసీమ లిఫ్ట్ పనులు కొనసాగాయని, చంద్రబాబు సీఎం అయ్యాక పనులు ముందుకు సాగలేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి చేయడంతో ఎన్జీటీ అనుమతి వచ్చిన తర్వాత పనులు చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు శాసనమండలిలో ఇటీవల ప్రకటన చేశారన్నారు. ఎన్జీటీ అనుమతితోనే కర్ణాటకలో ఆల్మట్టి, తెలంగాణలో ప్రాజెక్టులు కట్టడం లేదని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. 2022లో ఎన్జీటీ అభ్యంతరాలు చెప్పినా రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పనులు ఆపలేదన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు పునఃప్రారంభించి ఎన్జీటీ అనుమతులు తీసుకురావాలన్నారు.

### హంద్రీనీవా సామర్థ్యం 11,500 క్యూసెక్కులకు పెంచాలి

హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు జిల్లాలకు కీలకమని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. హంద్రీనీవా సామర్థ్యాన్ని 11500 క్యూసెక్కులకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 3850 క్యూసెక్కుల సామర్థ్యం మాత్రమే ఉండడంతో ఒక టీఎంసీ డ్రా చేయడానికి నాలుగు రోజులు పడుతోందని చెప్పారు. శ్రీశైలానికి వరద నీరు 40 రోజులు మాత్రమే వస్తున్న నేపథ్యంలో ఆ 40 రోజుల్లో 40 టీఎంసీలు తీసుకెళ్లాలంటే హంద్రీనీవా సామర్థ్యం 11500 క్యూసెక్కులకు పెంచాలన్నారు. అప్పుడే రాయలసీమకు ప్రయోజనం కలుగుతుందని తెలియజేశారు. గ్రేటర్ రాయలసీమకు సాగు, తాగునీటి కోసం పోరాటాలు చేయాల్సిన సమయం వచ్చిందని, గ్రామగ్రామాన ప్రజలను చైతన్యవంతులను చేసి కూటమి ప్రభుత్వం మెడలు వంచుదామని పిలుపునిచ్చారు.

## పచ్చి గడ్డి వేస్తే భగ్గుమన్న విభేదాలు

ఒక్కలిగా కుంచిటిగ మరో ఆరుగురు డైరెక్టర్లుగా ఎంపిక

**అమరాపురం మేజర్ న్యూస్ 01:** మండల పరిధిలో ఉన్న హేమవతి గ్రామంలో వెలసిన శ్రీ హెంజెరు సిద్దేశ్వర స్వామి ప్రాంగణంలో కుంచిట్టిగ వక్కలిగా కుల సోదరులు శనివారం అమరాపురం మండల కేంద్రంలో ఉన్న సాయి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో వక్కలిగా డైరెక్టర్ల సమావేశం జరిగిన విషయం విధితమే. అందులో అంత తెదేపా నాయకులకు డైరెక్టర్ల కేటాయించడంతో ఆదివారం రోజు హేమావతి సిద్దేశ్వర స్వామి ప్రాంగణంలో వక్కలిగా కుల బాంధవులు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఇక్కడ కూడా ఆరు మంది సభ్యులను డైరెక్టర్లుగా ఎంపిక చెయ్యడం గమర్హనీయం. కుల సంఘాలలో రాజకీయం జోక్యం చేసుకోవడం వలన ఇలాంటి సంఘటన ఎదుర్కోవడం సర్వ సాధారణమే. కానీ ఇప్పటికైనా కుల పెద్దలు జోక్యం చేసుకొని పాత విధానాన్నే కొనసాగించాలని వీరి వాదన. శనివారం సాయి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో చేసినటువంటి డైరెక్టర్లలో ఎక్కువ శాతం తెదేపా నాయకుల ఉండడంతో దీనితోపాటు ఉలుకు పలుకు లేని బీజేపీని కూడా డైరెక్టర్గా ఈ ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం అని వారి ఆవేదన. ఈ మడకశిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఉనికి మాత్రం తగ్గలేదు అనేదానికి 2024 సార్వత్రిక ఎన్నికలే ఒక ఉదాహరణమని వారు పేర్కొంటున్నారు. శనివారం జరిగినటువంటి సమావేశంలో డైరెక్టర్లు వారే అయితే ఆదివారం జరిగినటువంటి సమావేశంలో డైరెక్టర్లుగా వేరే ఉంటారు



అని వారు తెలియజేశారు. లేనియెడల అమరాపురం మండలంలో కుంచిట్టిగా సభ్యత్వ నమోదు దాదాపు పూర్తి అయింది. దాన్నిబట్టి ఓటింగ్ ద్వారా డైరెక్టర్లను ఎన్నుకోవాలని వారు తెలియజేశారు. ప్రస్తుతం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి డైరెక్టర్ వివరాలు ఇలా ఉన్నాయి. అది కూడా ప్రస్తుత స్టీరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఈ 6 మంది సభ్యులు వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పార్లపల్లి రంగారెడ్డి, నిద్ర గట్ట శ్రీనివాస్, పులి కుంట దానే గౌడ్, హేమావతి మంజునాథ్ రెడ్డి, అగ్రహారం నాగరాజు, తమాడెపల్లి అనిల్ కుమార్, డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటికైనా కుల బాంధవులు ఏ పార్టీ జోక్యం లేకుండా సామరస్యంగా ఎన్నుకున్నామని వారు తెలియజేశారు. శనివారం అమరాపురం, ఆదివారం హేమావతి రెండు చోట్ల డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఇదే మొదటి చారి కావడం విశేషం. గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి ఇలా ఎన్నుకోవడం కుల సంఘాల్లో విభేదాలు తలెత్తే సంకేతాలు ఎక్కువగా ఉంటాయని అక్కడక్కడ బహిరంగంగా కుల బాంధవులే చర్చించుకుంటున్నారు. దానికి చోటు లేకుండా సామరస్యంగా డైరెక్టర్లు ఎంపిక చేసుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి నారాయణప్ప ఉగ్రప్ప గురుమూర్తి గగన గోవిందప్ప రామలింగప్ప కుల బాంధవులు భారీగా పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి దర్శించుకున్న జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారిని వైఎస్ఆర్సిపి సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు,మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ దర్శించుకున్నారు. అంతకు ముందు మాజీ మంత్రి రాక సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దర్శనానంతరం ఆలయం చుట్టూ మాజీ మంత్రి ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, రమేష్, ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నీటి సమస్య అంటేనే వెంటనే పరిష్కరించిన అమిలినేని సురేంద్రబాబు

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం అండేపల్లి గ్రామం కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు తన సొంత నిధులతో అండేపల్లి గ్రామంలో బోరు వేపించడంతో 3 ఇంచులు నీరు పుష్కలంగా పడినాయి.. కంబదూరు మండలం అండేపల్లి గ్రామం లో



నీళ్లు సమస్య అనేది లేకుండా పోయింది.గ్రామంలో ప్రజలు నాయకులు కార్యకర్తలు, శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు గారు ని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనక ఆనందబాబు, ఎరుకుల రవి ,ఎరుకల గోపాల్ ,డీలర్ కనక శ్రీనివాసులు మేడి నగేష , ఏరుకుల నాగరాజు ,గాజుల హనుమంత రాయుడు ,తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వ్యతిరేక చర్యలు మానుకోవాలి

### ఏపి పిఎస్హెచ్ఎం అసోసియేషన్ డిమాండ్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల హాజరు, అమలు చేస్తున్న అత్యంత కఠిన, కేంద్రీకృత విధానాలు విద్యా వాతావరణాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని,ఇప్పటికే ఉపాధ్యాయులు బోధనేతర పనులు, వివిధ కార్యక్రమాలు, పరిపాలన బాధ్యతల తో తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారని సత్య సాయి జిల్లా పి ఎస్ హెచ్ ఎం అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ షరీఫ్ అన్నారు. కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్య వ్యవస్థలో అధికారులు తీసుకుంటున్న వరుస నిర్ణయాలు వారిపై మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో మరింత కఠిన హాజరు ఆంక్షలు విధించడం సమంజసం కాదని ,ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు మానుకొని ప్రశాంత వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. పది నిమి షాల గ్రేస్ పీరియడ్‌ను కూడా పూర్తిగా లేకుండా చేయడం అత్యంత అన్యా యంగా ఉందని, లీప్ యాప్‌లో తరచూ కనిపిస్తున్న సాంకేతిక ఇబ్బందులు, సర్వర్ డౌన్ సమస్యలు, నెట్‌వర్క్/సిగ్నల్ లోపాలు, ఇంకా అనేక అంతరాయాలు వంటి అనేక కారణాలు ఉపాధ్యాయుల నియంత్రణలో ఉండవని ఇలాంటి పరిస్థితుల్లో కనీస గ్రేస్ పీరియడ్ కూడా ఇవ్వకపోవడం వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోని నిర్ణయంగా భావించబడుతోంది అన్నారు.ప్రతి నిమిషాన్ని కఠినంగా లెక్కించి, ఒక నిమిషం ఆలస్యాన్నే తీవ్రంగా పరిగణించడం, ఔట్ టైంనమోదు పై శిక్షాత్మక హెచ్చరికలు జారీ చేయడం వంటి చర్యలు ఉపాధ్యా యులను అనుమానంతో చూడడాన్ని సూచిస్తున్నాయి అన్నారు. సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బండారు సూర్య నారాయణ,ప్రధాన కార్యదర్శులు సాయి రామ్ నాయక్, రవీంద్ర నాయక్, వీర శేఖర్ రెడ్డి, రామాంజులు నాయక్, అనిత రెడ్డి, కమలమ్మ, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.



## టీ కేఫ్‌లలో మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

### డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా పోలీసు అధికారి పి. జగదీష్ ఆదేశాల మేరకు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీ కేఫ్‌లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సోదాలలో డాగ్ స్క్వాడ్ బృందాలు కూడా పాల్గొన్నాయి. టీ కేఫ్‌లలో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, నిషేధిత మత్తు పదార్థాల నిల్వపై ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాపార సంస్థల రికార్డులు, సీసీ కెమెరా దృశ్యాలను సవివరంగా పరిశీలించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం పోలీసుల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఎక్కడైనా నిషేధిత పదార్థాల నిల్వ లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సమాజం సహకారంతోనే మత్తు రహిత అనంతపురాన్ని నిర్మించగలమని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు.





# మహిళల గౌరవం

## భద్రత కోసం మహిళా పోలీసుల మహా ర్యాలీ!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం నగరంలో మహిళా పోలీసుల ఆధ్వర్యంలో విశేష ర్యాలీ నిర్వహించారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా పోలీసు అధికారి పి. జగదీష్ ఆదేశాల మేరకు ఈ ర్యాలీ ఘనంగా జరిగింది. మహిళా విభాగం ఉపాధికారి మహబూబ్ బాషా, ఆయుధ విభాగం ఉపాధికారి నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభమైంది. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం కూడలి, సప్తగిరి వృత్తం, సుభాష్ వీధి మీదుగా గడియార స్థూపం వరకు సాగింది. అనంతరం మహిళా పోలీసులు మానవహారంగా ఏర్పడి మహిళల్లో చైతన్యం కలిగించే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలు భయపడకుండా ముందుకు రావాలని, సమస్యలు ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలు, ప్రత్యేక బృందాల సేవలను వినియోగించుకోవాలని కోరారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కుటుంబ స్థాయి నుంచే బాలికలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు. మహిళా పోలీసు సిబ్బందితో పాటు ప్రత్యేక బృందాలు ర్యాలీలో పాల్గొని మహిళా రక్షణ, చట్టపరమైన అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో వలయాధికారులు, ఉపనిరీక్షకులు, రిజర్వు సిబ్బంది, మహిళా పోలీసులు, కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు మహిళా హక్కులు, బాలికల విద్య, వేధింపుల నిరోధం వంటి అంశాలపై పలకలు ప్రదర్శించారు. మహిళా శక్తిని గౌరవించే సమాజ నిర్మాణం దిశగా ఈ ర్యాలీ ప్రజల్లో సానుకూల స్పందన రేకెత్తించింది.

